News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :173 | ఖమ్మం | శనివారం, ఆగస్టు 10, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# అభివృద్ధి.. మోత మోగాలి

**ఏజెన్సీలో డోలీ మోతలు పోవాలి**
**ప్రజలకు విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు అందించడమే ధ్యేయం**
**గిరిజన సమగ్రాభివృద్ధికి "చైతన్యం 2.0"**
**ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సభలో సీఎం చంద్రబాబు**




**సీకే న్యూస్ హైదరాబాద్ :** గిరిజనుల సమగ్రాభివృద్ధికి "చైతన్యం 2.0" కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. వారి ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం గిరిజన సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి గతంలో తెదేపా ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కూడా రద్దు చేసిందని ఆయన మండిపడ్డారు. కృత్రిమ మేధ గురించి మాట్లాడుకుంటున్న రోజుల్లో డోలీలు కనిపించడం బాధాకరమని చంద్రబాబు అన్నారు. విజయవాడలో శుక్రవారం గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అధ్యక్షతన నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ సభలో సీఎం పాల్గొని మాట్లాడారు. '1995 తరువాత గిరిజనాభివృద్ధి కోసం తెదేపా ప్రభుత్వంలో చైతన్యం-1 పెట్టాం. ఈరోజు 2.0 ప్రారంభమైంది. పేదవాడు ఎక్కడుంటే అక్కడికే సంక్షేమ కార్యక్రమాలను తీసుకెళ్లి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించడమే 'చైతన్యం 2.0' ప్రధానఉద్దేశం. 2,191 ఎస్టీ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తాం. రూ.2,373 కోట్లతో 16,816 గిరిజన నివాస ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. జీవో 3 విషయంలో, కొన్ని ఉద్యోగాల విషయంలో విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మాట్లాడలేకపోతున్నా...అన్ని విధాలా గిరిజన పిల్లలకు ఉపయోగపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఏజెన్సీ ప్రాంతంలో రూ.7 కోట్లతో నాణ్యమైన పసుపు ఉత్పత్తి, మార్కెటింగ్‌కు సమగ్ర కార్యక్రమాన్ని చేపడతాం. పాడేరులో రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల పనులు పూర్తి చేయిస్తాం. 418 ఏకోపాధ్యాయ పాఠశాలలకు రూ.50 కోట్లతో భవనాలు పూర్తి చేస్తాం. అల్లూరి జిల్లా కేంద్రంలో రూ.50 కోట్లతో మూడు ప్రధాన రహదారులు నిర్మిస్తాం. పాడేరులో రూ.10 కోట్లతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

**గిరిజన యువతకు విశాఖలో స్టడీ సర్కిల్**

'మెగా డీఎస్సీలో గిరిజన యువత ఉద్యోగాలు సాధించేలా విశాఖలో స్టడీ సర్కిల్ పెడతాం. విజయవాడ, తిరుపతిలోనూ శిక్షణ కేంద్రాలు ప్రారంభిస్తాం. ట్రైకార్ రుణాలు, గతంలోలా ఇన్నోవా కార్లు ఇస్తాం.

వివరాలు 2లో..

# మన రాష్ట్రానికి ఇకనుంచి ఇదే ట్యాగ్‌లైన్



- మన రాష్ట్రానికి ఇకనుంచి ఇదే ట్యాగ్‌లైన్
- అమెరికా పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి
- కాలిఫోర్నియాలో ఏఐ యూనికార్న్ కంపెనీ ప్రముఖులతో సమావేశం
- హైదరాబాద్ డెవలప్‌మెంట్‌లో పాలుపంచుకోవాలని పిలుపు
- ఐటీ సర్వ్ అలయన్స్ వార్షికోత్సవానికి రేవంత్‌కు ఆహ్వానం

**సీకే న్యూస్ హైదరాబాద్ :** ఇకపై మన రాష్ట్రాన్ని.. "తెలంగాణ ఫ్యూచర్ స్టేట్" అని పిలుద్దామని సీఎం రేవంత్?రెడ్డి అన్నారు. ఈ మేరకు రాష్ట్రానికి ట్యాగ్‌లైన్ ఖరారు చేసినట్టు ప్రకటించారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ "ది ఫ్యూచర్ స్టేట్"కు పర్యాయపదంగా నిలుస్తుందని తెలిపారు. కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్ రౌండ్‌టేబుల్‌లో టెక్ యునికార్న్ సీఈవోలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఐటీ యూనికార్న్ ప్రతినిధులందరూ తెలంగాణకు రావాలని ఆహ్వానించారు. 'మీ భవిష్యత్తును ఆవిష్కరించుకోండి. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం" అని పిలుపునిచ్చారు. "ఇప్పటి వరకు మేం న్యూయార్క్, న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, టెక్సాస్‌లో పర్యటించాం. ఇప్పుడు కాలిఫోర్నియాలో ఉన్నాం. అమెరికాలో ప్రతి రాష్ట్రానికి ఒక ప్రత్యేక లక్ష్యం.. ఆ లక్ష్యాన్ని సూచించే నినాదం ఉంది. 'అవుటాఫ్ మెనీ.. వన్' అనేది న్యూయార్క్ స్టేట్ నినాదం. టెక్సాస్‌ను 'లోన్ స్టార్ స్టేట్' అని పిలుస్తారు. కాలిఫోర్నియాకు 'యురేకా' అనే ట్యాగ్‌లైన్ ఉంది. మన దేశంలో రాష్ట్రాలకు ఇలాంటి ప్రత్యేక నినాదాలేమీ లేవు. ఇప్పటినుంచి మన రాష్ట్రానికి అటువంటి ఒక లక్ష్య నినాదాన్ని ట్యాగ్ లైన్ గా పెట్టుకుందాం. ఇకపై మన రాష్ట్రాన్ని 'తెలంగాణ ఫ్యూచర్ స్టేట్' అని పిలుద్దాం" అని సీఎం వెల్లడించారు.ంకాగా, ప్రపంచ టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూలమైన వాతావరణం ఉన్నదని ఐటీ, ఇండస్ట్రీస్? మంత్రి డీ శ్రీధర్?బాబు అన్నారు. పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను తమ ప్రభుత్వం అనుసరిస్తుందని స్పష్టం చేశారు.

వివరాలు 2లో..

# మాకు సగం వాటా ఇవ్వాల్సిందే..

**గోదావరి - కావేరి అనుసంధానంపై తేల్చి చెప్పిన తెలంగాణ**



- గోదావరి - కావేరి అనుసంధానంపై తేల్చి చెప్పిన రాష్ట్ర సర్కార్
- 148 టీఎంసీల్లో 74 టీఎంసీలు ఇవ్వాలని ఎన్‌డబ్ల్యూడీఏ ముందు వాదన
- నల్గొండ, పాలమూరు, రంగారెడ్డి జిల్లాల్లోని కరువు పీడిత ప్రాంతాలకు నీళ్లివ్వాలి
- గొట్టిముక్కులకు ఎగువన రెండు రిజర్వాయర్లు నిర్మించండి
- సీతమ్మసాగర్, సమ్మక్కసాగర్, దేవాదులలో 158 టీఎంసీల హక్కును కాపాడాలి
- అంతర్రాష్ట్ర నదుల అనుసంధానాన్ని పట్టించుకోవాలని తెలంగాణ డిమాండ్

గోదావరి, కావేరి నదుల అనుసంధానంలో భాగంగా తరలించే నీటిలో సగం వాటా ఇవ్వాల్సిందేనని నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎన్‌డబ్ల్యూడీఏ)కి రాష్ట్ర ప్రభుత్వం తేల్చి చెప్పింది. మునుపటి స్టాండ్‌ను ఈసారి మరింత గట్టిగా వినిపించింది. 33 శాతం వాటాకు ఒప్పుకోవాలని ఎన్?డబ్ల్యూడీఏ విజ్ఞప్తి చేసినా.. 50 శాతానికి తగ్గకుండా నీళ్లు ఇవ్వాల్సిందేనని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దక్షిణ

వివరాలు 2లో..

# ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధే లక్ష్యం




**సీకే న్యూస్ హైదరాబాద్ :** ఆదివాసీలు, గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్ర బడ్జెట్‌లో గిరిజనాభివృద్ధికి రూ.17 వేల కోట్లకు పైగా నిధులను కేటాయించామని మంత్రి సీతక్క వివరించారు. అటవీ హక్కుల చట్టాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రప్రభుత్వం, గిరిజన సంక్షేమశాఖ సంయుక్త నిర్వహణలో 'ప్రపంచ ఆదివాసీ దినోత్సవం- 2024' వేడుకలను శుక్రవారం బంజారాహిల్స్‌లోని కుమురంభీం ఆదివాసీ భవన్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ...ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయ ఆహారాన్నే ఇప్పుడు నగరాల్లో కోటీశ్వరులు అనుసరిస్తున్నారని, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆదివాసీలకు అటవీభూములపై హక్కులు కల్పించేలా చట్టం తీసుకొచ్చారని, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఆ చట్టానికి తూట్లు పడేలా వ్యవహరిస్తుందన్నారు.

వివరాలు 2లో..

# ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీపై కొనసాగుతున్న సందిగ్ధత

**ఉమ్మడి విశాఖ జిల్లా నాయకులతో చర్చించిన సీఎం చంద్రబాబు**



**సీకే న్యూస్ హైదరాబాద్ :** ఉమ్మడి విశాఖ జిల్లాకు సంబంధించి స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికలో అధికార తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందా? అభ్యర్థి ఎవరు? అన్న విషయాల్లో సందిగ్ధత కొనసాగుతోంది. ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన తెదేపా, జనసేన, భాజపా ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం మధ్యాహ్నం ఉండవల్లిలోని తన నివాసంలో సుదీర్ఘంగా

వివరాలు 2లో..

# లోటుపాట్లకు తావు లేకుండా ఉచిత బస్సు పథకం

**అమలు తేదీపై త్వరలో సీఎం నిర్ణయం**
**రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి**



మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం హామీ అమలుకు ఎన్డీయే ప్రభుత్వ కసరత్తు తుది దశకు చేరుకుంది. ఆర్టీసీ, రవాణా శాఖలపై

వివరాలు 2లో..

# కేజ్రీవాల్, కవితకు కూడా బెయిల్ లభిస్తుంది

- కవితకు బెయిల్ కోరుతూ పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడి
- జైల్లో ఉన్న కవిత 11 కిలోలు తగ్గారన్న కేటీఆర్
- ఛార్జిషీట్ దాఖలు చేశాక జైల్లో ఉంచాల్సిన అవసరం ఏమిటని ప్రశ్న

వివరాలు 2లో..



## వేల కోట్లు ఖర్చు చేస్తే రెండు లక్షల మంది విద్యార్థులు ఎలా తగ్గారు?



- 'సాల్ట్' ప్రాజెక్టుపై విద్యాశాఖ మంత్రి లోకేశ్ సమీక్ష
- ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని స్పష్టీకరణ
- అన్ని పాఠశాలల్లో ఇంటర్నెట్ కచ్చితంగా ఏర్పాటు చేయాలని ఆదేశాలు

వివరాలు 2లో..

# మన రాష్ట్రానికి ఇకనుంచి ఇదే ట్యాగ్‌లైన్

- మొదటి పేజి తరువాయి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు స్వయంగా హైదరాబాద్‌ను సందర్శించాలని మంత్రి ఆహ్వానించారు. అక్కడ పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సదుపాయాలను పరిశీలించాలని కోరారు.

**హైదరాబాద్ డెవలప్‌మెంట్‌లో పాలుపంచుకోండి**

రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావాలని అమెరికాలోని ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు సీఎం రేవంత్? పిలుపునిచ్చారు. ఐటీ సంస్థల అసోసియేషన్ 'ఐటీ సర్వ్ అలయన్స్' సమావేశంలో సీఎం మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఎన్నారైలు భాగస్వామ్యం కావాలని కోరారు. 'ఎన్నో ఏండ్లుగా కష్టపడి చారిత్రాత్మకమైన హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనందరం కలిసి ప్రపంచస్థాయి నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని తయారు చేసుకుంటున్నాం. హైదరాబాద్?లో ఇప్పుడు మీరు పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయి తప్పకుండా మీ భవిష్యత్తుకు ఇన్వెస్ట్?మెంట్?గా ఉపయోగపడుతుంది" అని తెలిపారు. రాబోయే దశాబ్దంలో హైదరాబాద్‌ను పునర్నిర్మించే భారీవ్యూహంతో తమ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులను చేపట్టిందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ సెంటర్ గా అభివృద్ధి చెందుతుందని ప్రపంచస్థాయి ప్రమాణాలున్న భవిష్యత్ సిటీగా మారుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్ తో పాటు టైర్ 2 పట్టణాల్లోనూ సేవా రంగాలను వృద్ధి చేసి, తయారీ రంగాన్ని విస్తరిస్తామని, అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమతుల్యత పాటిస్తున్నామని చెప్పారు. రాబోయే దశాబ్దంలో తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా ఎంచుకున్నట్టు చెప్పారు.

**ప్రతిష్టాత్మక ఐటీ కంపెనీల గొంతుకగా ఐటీ సర్వ్ అలయన్స్**

అమెరికాలోని అన్ని ప్రతిష్టాత్మక ఐటీ కంపెనీల గొంతుకగా.. ఐటీ సర్వ్? అలయన్స్? కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఏడాది చివర్లో వేగాస్‌లో ఐటీ సర్వ్ అలయన్స్ తమ వార్షిక ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. అమెరికా మాజీ అధ్యక్షులు సహా పలువురు పేరొందిన లీడర్లు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యూ బుష్, హిల్లరీ క్లింటన్, స్టీవ్ ఫోర్బ్స్ లాంటి ప్రపంచ దిగ్గజాలు హాజరవుతారు. ఈ ఉత్సవాలకు రావాలని అలయన్స్ ప్రతినిధులు ఈ సందర్భంగా సీఎం రేవంత్?రెడ్డిని ఆహ్వానించారు.

# అభివృద్ధి.. మోత మోగాలి

- మొదటి పేజి తరువాయి

గురుకుల పాఠశాలలకు భవనాలు నిర్మిస్తాం. గిరిజన సమరయోధుల కోసం చింతపల్లి మండలం లంబసింగి, తాజంగి గ్రామాల్లో గిరిజన మ్యూజియం పూర్తి చేస్తాం. సచివాలయాల్లో పని చేస్తున్న ఏఎన్ఎంలను గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పెట్టి పిల్లల ఆరోగ్యం కాపాడే బాధ్యత తీసుకుంటాం. ఓన్‌డీసీ ప్లాట్‌ఫాం ద్వారా గిరిజన ఉత్పత్తులను వినియోగదారులకు నేరుగా విక్రయించేలా ఏర్పాట్లు చేస్తాం' అని సీఎం వెల్లడించారు.

**అరకు కాఫీకి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొచ్చాం**

'అరకు కాఫీ దేశంలోని అన్ని షాపుల్లో, ప్రపంచంలోని ముఖ్య నగరాల్లో పెట్టి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొస్తాం. అరకు కాఫీకి తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రాధాన్యమిచ్చాం.. ప్యారిస్‌లో కూడా అరకు కాఫీని అమ్మగలిగామంటే అదే దీనికి ఉన్న ప్రత్యేకత. ప్రపంచంలోని అనేక పెద్ద బిజినెస్ పత్రికలు సైతం వ్యవసాయం అంటే భారతదేశంలో అరకు కాఫీని ఒక ఉదాహరణగా చెబుతున్నాయి' అని చంద్రబాబు అన్నారు.

గిరిజన పథకాలను గత ప్రభుత్వం రద్దు చేసింది

'రాష్ట్రంలో 2014-2019లో తెదేపా ప్రభుత్వ హయాంలో గిరిజన సంక్షేమానికి 16 పథకాలను తీసుకొచ్చాం. 199 గురుకుల పాఠశాలలు ప్రవేశపెట్టాం. 2,705 విద్యా సంస్థలు ఏర్పాటు చేశాం. ఆదివాసీల్లో పిల్లల విద్య కోసం 2014-19లో రూ.450 కోట్లు ఖర్చు చేశాం. వైకాపా ప్రభుత్వంలో ఆ ఖర్చును సగం తగ్గించేశారు. గిరిజన పిల్లల కూలీలుగా మిగిలిపోకుండా ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలని...ఐఏఎస్‌లుగా వెళ్లాలని తెదేపా ప్రభుత్వం దృష్టి పెట్టి ప్రత్యేక శిక్షణ ఇచ్చాం. విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ తవ్వకాలను మేము రద్దు చేస్తే లేటరైట్ పేరుతో గత ప్రభుత్వం తవ్వకాలు జరిపింది' అని చంద్రబాబు మండిపడ్డారు.

**వారు మళ్లీ తిరిగొచ్చే పరిస్థితి లేదు**

'ఎన్నికల్లో గత సీఎం, ఆ పార్టీ సుడిగాలిలో కొట్టుకుపోయారు. ఇక తిరిగొచ్చే పరిస్థితి కూడా లేదు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసింది. సూపర్ సిక్స్ హామీల్లో కొన్ని ఇప్పటికే ఖరారు చేశాం. ఆగస్టు 15న అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం. గిరిజన ప్రాంతాల్లోని అన్ని మండలాల్లో అన్న క్యాంటీన్లు పెట్టిస్తానని హామీ ఇస్తున్నా' అని సీఎం ప్రకటించారు.

'కృత్రిమ మేధ గురించి మాట్లాడుకుంటున్న రోజుల్లోనూ ఇంకా డోలీ మోతలు గిరిజన ప్రాంతాల్లో వినిపించడం, కనిపించడం చాలా దురదృష్టకరం. వాగులు, చెట్లు, పుట్టలు, శ్మశానం దగ్గర డెలివరీ చేస్తున్నారంటే ఏమిటీ కర్మ? ఎందుకీ దౌర్భాగ్యం? ఆధునిక ప్రపంచంలో ఉండీ డోలీల్లో ఆసుపత్రులకు తీసుకొచ్చే పరిస్థితి ఉందంటే మనమంతా బాధ పడాలి' 'రాష్ట్రంలో జనాభా రోజురోజుకీ తగ్గిపోతోంది. ఒక మహిళ తన జీవిత కాలంలో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలకు జన్మనిస్తేనే జనాభా స్థిరంగా ఉంటుంది. రాబోయే రోజుల్లో వృద్ధులు ఎక్కువై పిల్లల సంఖ్య తగ్గిపోతుంది. గిరిజనుల్లో సంతానోత్పత్తి 2.1 శాతం ఉండటం శుభపరిణామం. ప్రతి మహిళా ఇద్దరి కంటే మించి పిల్లలకు జన్మనిస్తున్నారు'

**డ్రమ్స్ కొట్టి.. స్టెప్పులేసి!**

**ఆదివాసీ సంప్రదాయ డప్పు కొడుతున్న సీఎం**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గిరిజనులతో కలిసి నృత్యం చేశారు. వారి సంప్రదాయ వాద్యం మోగించి, కొమ్ము తలపాగ ధరించి కళాకారుల్లో ఉత్సాహం నింపారు. విజయవాడలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో విశాఖ ఏజెన్సీ నుంచి వచ్చిన గిరిజనులు ధింసా నృత్యం, సీతంపేట కళాకారులు జాతపు నృత్యం చేశారు. రంపచోడవరం కళాకారులతో కలిసి చంద్రబాబు స్టెప్పులేశారు. కళాకారులను ఆప్యాయంగా పలకరించారు. అరకు కాఫీ రుచి చూశారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర ప్రదర్శన తిలకించారు. గిరిజన ఉత్పత్తులను పరిశీలించారు. సభ ప్రారంభానికి ముందు అడవి తల్లికి సారె సమర్పించారు.

**ఉపాధి కోల్పోయాం.. మళ్లీ మీరే ఆదుకోవాలి**

**సీఎం చంద్రబాబుకు ఆదివాసీ, గిరిజనుల వేడుకోలు**

తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఉపాధి పథకాలకు గత వైకాపా ప్రభుత్వంలో ప్రోత్సాహం కొరవడిందని, దీంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని పలువురు గిరిజన మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు ఆవేదన వ్యక్తం చేశారు.

'చిరుధాన్యాలతో బిస్కెట్లు తయారుచేసే స్వయం ఉపాధి యూనిట్‌ను 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వ సహకారంతో ప్రారంభించాం. వాటిని హాస్టల్ విద్యార్థులకు సరఫరా చేసేవాళ్లం. గత ప్రభుత్వం హాస్టళ్లకు బిస్కెట్ల సరఫరా నిలిపివేయడంతో వ్యాపారం జరగడం లేదు. తిరిగి హాస్టళ్లకు బిస్కెట్లు సరఫరా చేసే అవకాశం కల్పించాలి' అని ఏలూరుకు చెందిన టి.బుల్లెమ్మ కోరారు.

# మాకు సగం వాటా ఇవ్వాల్సిందే..

- మొదటి పేజి తరువాయి

తెలంగాణలోని ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లోని అనేక ప్రాంతాలు కరువు పీడిత ప్రాంతాలుగా ఉన్నాయని, 75 ఏండ్లవుతున్నా ఇప్పటికీ ఆయా ప్రాంతాలకు ఇరిగేషన్ వాటర్ సౌకర్యం లేదని పేర్కొంది. ఆయా ప్రాంతాలకు నీళ్లివ్వాలంటే నీటి వాటాలో తమ హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పింది.

శుక్రవారం జలసౌధలో తెలంగాణ అధికారులతో ఎన్?డబ్ల్యూడీఏ ఆరో సమావేశాన్ని నిర్వహించింది. ఎన్?డబ్ల్యూడీఏ డైరెక్టర్ జనరల్ భోపాల్ సింగ్, తెలంగాణ ప్రభుత్వం తరఫున ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, ఈఎన్?సీలు అనిల్ కుమార్, బి.నాగేందర్ రావు, సీఈలు దేవేందర్ రెడ్డి, మోహన్ రావు, కాశీ విశ్వనాథ్, గోదావరి డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి వాటాల్లో ఎంత మేర లబ్ధి చేయాలో అంతకు మించి రాష్ట్రానికి చేస్తున్నామని ఎన్?డబ్ల్యూడీఏ చెప్పింది. పెద్దమనసుతో 33% వాటాకు అంగీకరించాలని రాష్ట్ర అధికారులను కోరింది. జాతీయ సమగ్రతను దృష్టిలో పెట్టుకోవాలని, అనుసంధానంలో తరలించే 148 టీఎంసీల్లో 45 టీఎంసీలు ఇస్తామని తెలిపింది. ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జా మాత్రం.. అందులో 74 టీఎంసీలు ఇచ్చి తీరాల్సిందేనని, కృష్ణా బేసిన్?లో ప్రస్తుతం 250 టీఎంసీల నీటి అవసరాలున్నాయని చెప్పారు. గోదావరి కావేరి లింకింగ్ ప్రాజెక్ట్?లో నల్గొండ జిల్లాలోని గొట్టిముక్కులకు ఎగువన ఎన్?డబ్ల్యూడీఏనే రెండు రిజర్వాయర్లను నిర్మించాలని కోరారు. గొట్టిముక్కులలో ఇదివరకే ప్రతిపాదించిన ప్రాజెక్టు ద్వారా 80 వేల ఎకరాల ఆయకట్టు అందుబాటులోకి వస్తుందని, ఎస్ఆర్ఎస్?పీ స్టేజ్2 ప్రాజెక్ట్?లోని 5.30 లక్షల ఎకరాల్లో 80 వేల ఎకరాలు పోగా 4.50 లక్షల ఎకరాలకు నీళ్లిస్తే సరిపోతుందన్నారు. ఈ నేపథ్యంలోనే గొట్టిముక్కులకు ఎగువన రెండు రిజర్వాయర్లను నిర్మించి దాని ద్వారానే గోదావరి , కావేరిని లింక్? చేయాలని కోరారు. అందుకు ఎన్?డబ్ల్యూడీఏ అంగీకరించినట్టు తెలిసింది. అలాగే, ఇతర రాష్ట్రాల్లో చేపడుతున్నట్టు తెలంగాణలోనూ ఇంట్రా లింకింగ్ ప్రాజెక్ట్ (ఒకే రాష్ట్రంలోని నదులను అనుసంధానం చేయడం)ను పట్టించుకోవాలని ఎన్?డబ్ల్యూడీఏ దృష్టికి అధికారులు తీసుకొచ్చినట్టు తెలిసింది.

**83 నుంచి 87 మీటర్ల ఎత్తులోనే తీసుకోండి..**

148 టీఎంసీల నీటి తరలింపు విషయంలో చత్తీస్?గఢ్?తో ఒప్పందం చేసుకోవాలని ఎన్?డబ్ల్యూడీఏ సూచించగా.. ఇప్పుడే తొందరొద్దని రాష్ట్ర అధికారులు చెప్పారు. ప్రస్తుతం ఆ రాష్ట్రం 83 మీటర్ల ఎత్తుకే అభ్యంతరాలు చెప్తున్నందున.. 87 మీటర్ల ఎత్తు ప్రతిపాదనకు ఒప్పుకోకపోవచ్చని, ఆ రాష్ట్ర అభ్యంతరాలన్నీ తీరాకే ఒప్పందం చేసుకుంటే బాగుంటుందని సూచించారు. సమ్మక్క బ్యారేజీలో 83 నుంచి 87 మీటర్ల ఎత్తులోనే నీటిని తరలించుకోవాలని, 83 మీటర్ల కింద నుంచి నీళ్లు తీసుకోకూడదని స్పష్టం చేశారు. తద్వారా సీతమ్మసాగర్?లో 70 టీఎంసీలు, సమ్మక్కసాగర్?లో 50 టీఎంసీలు, దేవాదులలో 38 టీఎంసీల చొప్పున 158 టీఎంసీల నీటి వినియోగానికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. లింకింగ్ ప్రాజెక్ట్?లో భాగంగా సమ్మక్క కన్వేయర్?ను వాడుకోవాలని సూచించారు. 300 కిలోమీటర్ల మేర టన్నెల్, లిఫ్ట్?లు, నీటిపారుదల ప్రాజెక్టులు, రెండు పంటలు పండే భూములున్నాయని, భూసేకరణ విషయంలో రైతుల నుంచి ప్రతిఘటన ఎదురయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. కనుక ఎస్సారెస్పీ కాకతీయ కెనాల్?లోని 224 కిలోమీటర్ల నుంచి 346 కిలోమీటర్ల మధ్యలో సమ్మక్కలో ప్రతిపాదించిన ఎస్సారెస్పీ ఫేజ్ 2 ఆయకట్టు ఉందని గుర్తు చేశారు. వీటన్నింటికీ ఓకే చెప్పిన ఎన్?డబ్ల్యూడీఏ.. తరలించే నీటిలో సగం వాటా ఇవ్వడం సాధ్యం కాదని చెప్పినట్టు తెలిసింది. కాగా, ప్రాజెక్టుకు రూ.45 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్న అధికారులు.. అందులో 90 శాతం కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని, మరో 10 శాతం ఖర్చును రాష్ట్రాలు భరించాల్సి ఉంటుందని చెప్పినట్టు సమాచారం.

# లోటుపాట్లకు తావు లేకుండా ఉచిత బస్సు పథకం

- మొదటి పేజి తరువాయి

ఈ నెల 12న సీఎం చంద్రబాబు నిర్వహించే సమీక్షలో ఈ పథకం అమలు తేదీని ప్రకటించే అవకాశముందని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చెప్పారు. ఎక్కడా లోటుపాట్లకు తావులేకుండా పథకాన్ని పటిష్ఠంగా అమలు చేస్తామని తెలిపారు. విజయవాడలోని ఆర్టీసీ హౌస్‌లో ఆర్టీసీ, రవాణా శాఖ ఉన్నతాధికారులతో మంత్రి శుక్రవారం సమావేశమయ్యారు. రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, కమిషనర్ మనీష్‌కుమార్ సిన్హా, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. 'ఉచిత బస్సు పథకం అమలుకు అధికారులు ఏం చేయాలి? ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించాలన్న అంశంపై ప్రతిపాదనలు తీసుకున్నా. ఈ పథకం అమలవుతున్న పొరుగు రాష్ట్రాల్లో అధికారులు జరిపిన అధ్యయన నివేదికపై చర్చించాం. ఆర్టీసీలో డొక్కు బస్సులన్నింటినీ తొలగించి, రద్దీకి తగ్గట్లు కొత్తవి పెంచబోతున్నాం. కేంద్ర ప్రభుత్వం నుంచి ఏపీ వాటాగా 700 విద్యుత్తు బస్సులు వచ్చే అవకాశముంది. 'అమరావతి' పేరిట రాజధాని నుంచి పలు జిల్లాలకు చంద్రబాబు గత ప్రభుత్వం ఏసీ బస్సులను ప్రవేశపెట్టగా, వాటిని వైకాపా ప్రభుత్వం తీసేసింది. త్వరలో వీటి సంఖ్యను పెంచి, పూర్వ వైభవం తీసుకువస్తాం. ఆర్టీసీలో 7 వేల మంది సిబ్బంది కొరత ఉంది. ఖాళీల భర్తీపై సీఎంతో చర్చిస్తాం. కారుణ్య నియామకాల్లో జాప్యాన్ని నివారిస్తామ'ని మంత్రి వివరించారు. జగన్ పాలనలో ఆర్టీసీ స్థలాలను వైకాపా కార్యాలయాలకు కేటాయించడం సహా వాటి దుర్వినియోగంపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రవాణా శాఖలో అవినీతిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో చౌకబియ్యం కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు అక్రమంగా తరలివెళ్లినా, ఎందుకు కేసులు పెట్టలేదని నిలదీశారు.

## డిజిటల్ సైబర్ సెక్యూరిటీ ప్రధానమైనదిగా మారింది

కార్యక్రమాన్ని డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "ప్రస్తుతం డిజిటల్ సైబర్ సెక్యూరిటీ ప్రధానమైనదిగా మారింది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటైనప్పటి నుంచి చాలా కేసులను ఛేదించాం. సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలకు తిరిగి నగదు చెల్లింపులు చేశాం. గత ఏడాదిలో సైబర్ క్రైమ్ వల్ల డబ్బు కోల్పోయిన బాధితులకు రూ.150 కోట్లను సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా తిరిగి అందజేశాం. ఈ హ్యాకథాన్‌లో దేశ విదేశాల నుంచి సుమారు 10వేల మంది పాల్గొనడం సంతోషంగా ఉంది. భవిష్యత్‌లోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తాం" అని డీజీపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**బంగ్లాదేశీయులపై నిఘా ఉంచాం: డీజీపీ**

బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో హైదరాబాద్‌లో నిఘా పెట్టామని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. నగరానికి అక్రమంగా వస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. నగరంలోని బంగ్లాదేశీయులపై నిఘా ఉంచామని.. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల ప్రకారం చర్యలు చేపడతామన్నారు. ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొనేందుదుకు తెలంగాణ పోలీసు శాఖ సిద్ధంగా ఉందని డీజీపీ చెప్పారు.

## వేల కోట్లు ఖర్చు చేస్తే రెండు లక్షల మంది విద్యార్థులు ఎలా తగ్గారు?

ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేడు 'సాల్ట్' ప్రాజెక్టుపై పాఠశాల విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాణ్యమైన బోధనతో ప్రభుత్వ స్కూళ్లపై నమ్మకం పెంచాలని సూచించారు. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. అన్ని పాఠశాలల్లో ఇంటర్నెట్ కచ్చితంగా ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహా అందరం మోడల్ పీటీఎం సమావేశాలు వస్తామని తెలిపారు. విద్యపై గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెబుతోందని, వేల కోట్లు ఖర్చు చేస్తే రెండు లక్షల మంది విద్యార్థులు ఎలా తగ్గారని లోకేశ్ ప్రశ్నించారు. ఇక, విద్యార్థుల్లో నైతక విలువలు పెంచేలా, మహిళలను గౌరవించేలా పాఠ్యాంశాల్లో మార్పులు చేస్తామని చెప్పారు.

## కేజ్రీవాల్, కవితకు కూడా బెయిల్ లభిస్తుంది

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్, కవితకు కూడా బెయిల్ లభిస్తుందని భావిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కవితకు బెయిల్ కోరుతూ పిటిషన్ దాఖలు చేశామన్నారు. త్వరలో తన సోదరికి బెయిల్ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జైల్లో ఉన్న కవిత 11 కిలోలు బరువు తగ్గినట్లు చెప్పారు. ఢిల్లీ మద్యం కేసులో ఛార్జిషీట్ దాఖలు చేశాక ఇంకా జైల్లో ఉంచాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఈ కేసులో మనీశ్ సిసోడియాకు ఇప్పటికే బెయిల్ లభించినట్లు చెప్పారు.

సుంకిశాల ప్రమాదాన్ని దాచిపెట్టారు సుంకిశాల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. ఆ ప్రాజెక్టుకు పునరుజ్జీవం తెచ్చిందే కేసీఆర్ ప్రభుత్వమన్నారు. హైదరాబాద్ నీటి అవసరాల కోసం సుంకిశాల ప్రాజెక్టును మొదలుపెట్టారని, అయితే దానిని నల్గొండ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తుచేశారు. నాగార్జునసాగర్‌లో డెడ్ స్టోరేజీ ఉన్నా హైదరాబాద్‌కు నీటికష్టాలు రాకూడదనే ఈ ప్రాజెక్టు చేపట్టామన్నారు. హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు సాగు, తాగునీటి కోసం సుంకిశాల ఉపయోగపడుతుందన్నారు.

కృష్ణానదికి నాలుగేళ్లు నీళ్లు రాకపోయినా ఈ ప్రాజెక్టు కారణంగా ఇబ్బందులు ఉండవన్నారు. అదే ఢిల్లీ, బెంగళూరు, చెన్నైలో నీటికోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో నీటికోసం ఇబ్బందులు పడే పరిస్థితి లేదన్నారు. హైదరాబాద్‌కు 50 ఏళ్లు తాగునీటి అవసరాలకు సరిపడేలా తమ హయాంలో ప్రణాళికలు రూపొందించామన్నారు. సుంకిశాల ఘటనను ప్రభుత్వం ఎందుకు తొక్కిపెట్టిందో చెప్పాలన్నారు. ఆగస్ట్ 2న ఉదయం 6 గంటలకు సుంకిశాల ప్రమాదం జరిగితే ప్రభుత్వానికి సమాచారం లేదా? లేక విషయాన్ని దాచిపెట్టారా? అని ప్రశ్నించారు. ఒకవేళ ఈ విషయం ప్రభుత్వానికి తెలియకపోతే అది సిగ్గుచేటన్నారు. త్వరత్వరగా పనులు చేయాలని హడావిడిగా గేట్లు పెట్టడంతో ప్రమాదం జరిగిందన్నారు. ప్రభుత్వ నిర్వహణ లోపంతో గోడ కూలిందన్నారు. పనులు చేస్తున్న ఏజెన్సీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. సుంకిశాల ఘటనపై న్యాయ విచారణకు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సుంకిశాలను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. మున్సిపల్ శాఖను తనవద్ద పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఘటనకు బాధ్యత వహించాలన్నారు. మేడిగడ్డలో ఏమైనా జరిగితే కేంద్రం స్పందిస్తుం దని, ఇప్పుడు బీజేపీ ఏం చెబుతుందని కేటీఆర్ నిలదీశారు. మేడిగడ్డ ఘటన ఎన్నికల సమయంలో జరిగినప్పటికీ దానిని దాచిపెట్టలేదన్నారు. రిటైర్డ్ ఇంజినీర్లతో కలిసి సుంకిశాలను త్వరలో బీఆర్ఎస్ బృందం సందర్శిస్తుందన్నారు. కాంగ్రెస్ నేతల చిల్లర ప్రచారానికి ప్రకృతే సమాధానం చెబుతుందని వ్యాఖ్యానించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీపై కొనసాగుతున్న సందిగ్ధత

- మొదటి పేజి తరువాయి

చర్చించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలు ఎలా ఉంటాయి? స్థానిక సంస్థల ప్రతినిధుల్లో ఎంత మంది తెదేపావైపు మొగ్గు చూపుతారు? వంటి అంశాలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. పోటీపై జిల్లా ఎమ్మెల్యేలు, నాయకుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. జగన్ ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై.... వైకాపా తరఫున గెలిచిన స్థానిక సంస్థల ప్రతినిధుల్లో చాలా మంది తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, మొదటి 11 నెలలు తప్ప, ఆ తర్వాత వారికి గౌరవ వేతనం కూడా ఇవ్వలేదని, సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత చాలా మంది ఎన్డీయే పార్టీలవైపు మొగ్గు చూపుతున్నారని కొందరు నాయకులు తెలిపారు. ఎమ్మెల్సీ స్థానాన్ని గెలిచేందుకు అవసరమైనన్ని ఓట్లు కూడగట్టగలమని కొందరు భరోసా వ్యక్తంచేయగా, మరికొందరు పోటీకి దూరంగా ఉండటం మంచిదని అభిప్రాయపడ్డారు. దీనిపై ఒక నిర్ణయానికి వచ్చేముందు మరింత లోతుగా అన్ని అంశాల్ని పరిశీలించేందుకు చంద్రబాబు ఆరుగురితో కమిటీని నియమించారు. తెదేపా నుంచి పల్లా శ్రీనివాసరావు, వంగలపూడి అనిత, గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, జనసేన నుంచి పంచకర్ల రమేశ్‌బాబు, భాజపా నుంచి విష్ణుకుమార్‌రాజులను కమిటీలో నియమించారు. వారు మిగతా నాయకులతో చర్చించి తమ అభిప్రాయాన్ని చంద్రబాబుకు తెలియజేయనున్నారు. దీనిపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశమున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధే లక్ష్యం

- మొదటి పేజి తరువాయి

గ్రామసభల అనుమతులు లేకుండా ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో మైనింగ్ చేసేలా చట్ట సవరణ చేయడాన్ని తప్పుపట్టారు. పదేళ్ల భారాస పాలనలో గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. జీవవైవిధ్యాన్ని కాపాడటంలో ఆదివాసీల పాత్ర కీలకమన్నారు. తనకు 8 మంది అక్కచెల్లెళ్లు ఉన్నారని, మంత్రి సీతక్క 9వ చెల్లెలని అన్నారు. అనంతరం ఆదివాసీ ప్రదర్శనను మంత్రి సీతక్క తిలకించి అభినందించారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్, ఎమ్మెల్యే మురళీ నాయక్, ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి డా.శరత్, గురుకులాల కార్యదర్శి కె.సీతాలక్ష్మీ, ఉన్నతాధికారులు, ఆదివాసీలు పాల్గొన్నారు.

## స్వచ్ఛధనం పచ్చధనం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 09:యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛధనం పచ్చధనం కార్యక్రమంలో శుక్రవారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ముందుగా వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. గ్రామం పారిశుధ్యం పట్ల చిత్తశుద్ధితో ఉండి పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు.గ్రామంలో సాగు తాగు నీరు సరఫరా కోసం ట్యాంకులను ఏర్పాటు చేయడం క్లోరినేషన్ చేపట్టడం జరిగిందని,సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దోమల నివారణ పట్ల కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కౌన్సిలర్ చెట్ల పావని నరసింహులు





సి కే న్యూస్ :షాద్ నగర్:షాద్ నగర్ మున్సిపాలిటీలోని 2 వార్డులోనీ ఆఫీసర్స్ కాలనీ, నోబుల్ ఫర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, రాఘవేంద్ర కాలనీలో శుక్రవారం రోజు స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం స్థానిక కౌన్సిలర్ చెట్ల పావని నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వార్డ్ ఆఫీసర్ మధుసూదన్ రావు,చెట్ల నర్సింహులు, భూపాల్ రెడ్డి, విశ్వనాథం ,కుమారి రాజు, శ్రీనివాస్ రెడ్డి , సల్లమహేష్, రమేష్ సల్ల శ్రీను, ఎల్ఐసి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి - తుంబూరు దయాకర్ రెడ్డి



సికే న్యూస్ ప్రతినిధి, ఖమ్మం : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని పొంగులేటి క్యాంప్ ఆఫీసు ఇన్ చార్జ్ తుంబూరు దయకర్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ హెచ్ 16 ఐఎన్టీయూసీలో యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ , నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం టూ బోనకల్ అడ్డా డ్రైవర్లు చేరడం జరిగింది. పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి కేవలం నాలుగు చట్టాలుగా మార్చడం సరికాదని అన్నారు. కార్మికులకు అండగా ఐఎన్టీయూసీ ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సత్తార్ మియా , ప్రధాన కార్యదర్శులు బొడ్డు సైదులు, తోట సైదులు ,ఉపాధ్యక్షులు మధు గౌడ్ నగర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, ఉపాధ్యక్షులు జానీ, కుక్కల రామకృష్ణ, సహాయ కార్యదర్శి రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ యం వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


# క్విట్ ఇండియా స్ఫూర్తితో మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి.



● ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 09,ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో క్విట్ ఇండియా స్ఫూర్తి తో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను వ్యతిరేకిస్తూ జరిగిన నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు, కార్మికులకు , వ్యవసాయ కార్మికులకు, మహిళలకు, ఇతర అన్ని వర్గాలకు, వ్యతిరేకంగా ఉన్నదని గతంలో వారు ప్రకటించిన విధంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పన మాట ఏమో గాని ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటుపరం చేస్తూ యువతను మరింత నిరుద్యోగులుగా మారుస్తున్నదని కనీస వేతనం 26,000 ఇమ్మంటే దానిని అమలు చేయకుండా అనేక కార్మిక వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి కార్మికుల యొక్క హక్కులను కాలరాస్తున్నదని రైతులు అనేక నెలల పాటు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడి వాటి రద్దును సాధించుకున్న వాటి స్థానంలో కొత్త చట్టాలను రూపొందించి రైతులకు వ్యవసాయ కార్మికులకు ఉపయోగము లేని విధంగా ఉన్నదని గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కి నిధులు తగ్గిస్తూ పేదలను మరింత పేదలుగా మారుస్తున్నదని మహిళా హక్కుల కు భంగం కలిగిస్తూ అనేక చట్టాలు రూపొందిస్తూ మహిళ హక్కులను కాలరాస్తున్నదని కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక కోడులను తీసుకొచ్చినదని తీసుకొచ్చిన వాటిని రద్దు చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తూ స్థానిక పాత మార్కెట్ సెంటర్ లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి గాంధీ సాక్షిగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నిరసన కార్యక్రమం చేశారు. ఇప్పటికైనా కేంద్రంలో అధికారం లో ఉన్న ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం ఉన్న వారికి దోసి పెట్టడం కాకుండా కేవలం అంబానీ , అధాని లాంటి వాళ్ళని పోషిస్తూ మిగతా పేద ప్రజల వర్గాల మొత్తాన్ని దోసి వారికే పెడుతున్నదని ఈ విధానాన్ని రద్దు చేసి రాబోయే కాలంలో అన్ని వర్గాల ప్రజలకు అవకాశాలు కల్పించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గద్దం స్వామి, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు డి లక్ష్మి, సిఐటియు నాయకులు వై వెంకట రామారావు , ఎన్ నాగరాజు, జి లక్ష్మణ్, డీ రామకృష్ణ కెవిపిఎస్ జిల్లా నాయకులు కోరాడ శ్రీనివాస్ ,గిరిజన సంఘం నాయకులు కొరసా రవి ఇంకా ప్రజాసంఘాల నాయకులు సక్కుబాయి, రాధా, కనక శ్రీ, వెంకట్రావు , నాగమ్మ, లక్ష్మీకాంతం, తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు"



-బూర్గంపహాడ్ వేదికగా జెండా ఆవిష్కరణ-భారీ బైక్ ర్యాలీ.
- వైద్యశాలలో రోగులకు బ్రెడ్-పండ్లు పంపిణీ.
- "స్వచ్ఛదనం-పచ్చదనం" సందర్భంగా మొక్కలు నాటిన యువజన శ్రేణులు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 09,జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా యువజన కాంగ్రెస్ నాయకులు యడమకంటి సుధాకర్ రెడ్డి మరియు నిమ్మల హరీష్ యాదవ్ వారి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందా నాగరాజు మరియు భజన సతీష్ కుమార్ సహకారంతో జెండా ఆవిష్కరణ చేసి కాంగ్రెస్ పార్టీ యొక్క గొప్పదనాన్ని యువజన విభాగం ఔన్నత్యాన్ని ఈ సందర్భంగా చాటి చెప్పారు.

ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ శ్రేణులు... స్థానిక యువకులు కార్యకర్తలు... విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఆస్తిత్వాన్ని కాపాడాల్సిన భాద్యత ప్రభుత్వాలదే.

● అమాయక ఆదివాసీలపై నిర్భందాలకు స్వస్తి చెప్పాలి .
● ఏఐటీయూసీ, టిజిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు నరాటి ప్రసాద్, భూక్యా శ్రీనివాస్.
● టిజిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 09,కొత్తగూడెం : ఆదునికతకు దూరంగా కొండకోనల్లో నివసించే ఆదివాసీల అభివృద్ధిని పాలకులు పూర్తిగా విస్మరించారని, ఆదివాసీలను కేవలం ఓటు బ్యాంకుగానే ఏలికలు పరిగణించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని తెలంగాణ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అడవి బిడ్డల ఆరాధ్యులు కొమరం భీమ్, బిర్సా ముండ, సేవాలాల్ చిత్ర పఠానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఆదివాసీలను గుర్తించి వారి అభివృద్ధికి కృషి చేయాల్సిన భాద్యత కేంద్ర, రాష్ట్ర పాలకులదేనన్నారు. ఆదివాసీల జీవన విధానాన్ని గుర్తించి వారి అభ్యున్నతి కోసం పాలకులు కృషి చేయాలనే ఉద్దేశంతోనే ఐఖ్య రాజ్య సమితి ఆగస్టు 9వ తేదీని ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించిందని గుర్తుచేశారు. అడవులనే నమ్ముకొని జీవిస్తున్న గిరిజనులను ఆ అడవుల నుంచి దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయని, అడవుల పరిరక్షణ పేరుతో దాడులు, నిర్భందాలకు పాల్పడుతూ గిరిజనుల అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మల్లిస్తుండటం తో గిరిజన గ్రామాలు కనీస మౌలిక వసతులకు నోచుకోవడం లేదన్నారు. కేంద్ర స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో గిరిజనుల సంక్షేమం కోసం రూపొందించిన చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికీ ఆదివాసీలు అభివృద్ధి సాధించలేక పోతున్నారన్నారు. కొమరం భీం, బిల్సాముండ, సేవాల్, మల్లుదొర, సమ్మక్క, సారక్క లాంటి ఎందరో ఆదివాసీ నాయకులు రాజ్యాంగం కల్పించిన చట్టాల అమలు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి స్ఫూర్తితో హక్కుల సాధన, పెట్టుబడి దారుల ఆదిపత్యం నుండి బైటపడేందుకు ఆదివాసీ గిరిజనులు సంఘటితమై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జి వీరస్వామి, మాజీ సర్పంచ్ నాగేష్, చందర్, శంకర్, మహేష్, సక్రం, జోతియా, కిషన్, మనోజ్, చిరు, బాలాజీ, వెంకటేష్ ,పండు, భరత్, భావుసింగ్, టింకు, సంతు, తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల వేళ బీఆర్ఎస్ కు బిగ్ షాక్



● ఆరెకోడు తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ లో చేరిక
● కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దయాకర్ రెడ్డి

సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం : స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి పాలేరు నియోజకవర్గంలో బిగ్ షాక్ తగిలింది. నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు తండా కు చెందిన పలువురు ఆ పార్టీకి రాజీనామా చేసి మంత్రి పొంగులేటి శిబిరంలో శుక్రవారం చేరారు. పార్టీలోకి చేరిన గుగులోతు కృష్ణ, బాణోతు శ్రీను, బాణోతు కిషన్ రావు, బాణోతు హరిదాసు, బాణోతు ఉపేందర్, బాణోతు రామ్మూర్తి కి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు అజ్మీరా అశోక్ నాయక్, సుదగాని ఉపేందర్,బాణోతు రాములు నాయక్, బాణోతు సీతారాం, భూక్య కీమా నాయక్, గునిగంటి రమేష్ , గుగులోత్ శంకర్, మాలోతు రామ్మూర్తి, మాలోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యత కలిగిన సుష్మితకు ప్రోత్సాహక బహుమతి అందజేసిన చెంగల్ రావు..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 09,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఐటిసి పి ఎస్ పి డి భద్రాచలం యూనిట్ ఆధ్వర్యంలో నడుస్తున్న రోటరీ క్లబ్ ఇన్ భద్ర సారపాక వారి ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచి నటువంటి బూర్గంపాడు విద్యార్థిని సుష్మిత కు ప్రోత్సాహక బహుమతిని అందజేసిన ఐటిసి హెచ్ఆర్జిఎన్ ఛానల్ రావు.

నైపుణ్యతను టాలెంట్ను గుర్తించి సుస్మితాను ప్రోత్సాహ బహుమతి తో ప్రోత్సహించిన ఐటీసీ యాజమాన్యానికి కాంగ్రెస్ నేత ఇంగువ రమేష్ ధన్యవాదాలు తెలియజేశారు ఇలాగే టాలెంట్ ఉన్న వారిని ప్రోత్సహించాలని ఆయన కోరారు.

## నాగుల పంచమి పురస్కరించికొని ఆలయాల్లో.భక్తులు





సి కె న్యూస్ చేగుంట ఆగస్టు 10 రిపోర్టర్ కొండి శ్రీనివాస్
మెదక్ జిల్లా చేగుంట మండల్ పట్టణ కేంద్రంలో
నాగుల పంచమి పురస్కరించుకొని

ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి ఉదయం నుండి ఆలయాలకు భక్తులు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

చేగుంట మండల కేంద్రంలో సంతాన నాగదేవత ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు నాగుల పంచమి పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలోని పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు ప్రతి సంవత్సరం నాగుల పంచమి రోజున ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేయడం తో పాటు ఆలయ ప్రాంగణంలో పుట్టలో పాలు పోయడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు నాగుల పంచమి రోజున పుట్టలో పాలు పోయడం ద్వారా నాగ దోషాలు తొలుగుతాయని సంతానం లేని వారికి సంతానం కలుగుతుందని వివాహం కాని వారికి వివాహం అవుతుందని అన్నారు

ఈ కార్యక్రమంలో మేకల చక్రపాణి మేకల జయ రాములు మేకల నాగరాజు మేకల రవి మేకల శ్రీను పాల్గొన్నారు

# మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యం.

## రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 09,**శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాలు శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో పలు కార్యక్రమాలలో స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా లక్ష్మీదేవి పల్లి మండలం అశోక్ నగర్ కాలనీలో సుమారు కోటి 50 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించనున్న సైడ్ కాలువ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుకుంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టామని అన్నారు.

అనంతరం అటవీశాఖ వారి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా లక్ష్మీదేవి పల్లి మండలం చాటకొండ బీట్ లో స్వచ్ఛతనం – పచ్చదనం ముగింపు లో భాగంగా వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. తర్వాత వన మహోత్సవం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ వన మహోత్సవ లక్ష్యాలని అందరూ సాధించాలని తెలిపారు. కొత్తగా పోడు వ్యవసాయం ఎవరు చేపట్టరాదని చేపట్టిన యెడల చర్యలు తప్పవని తెలిపారు. పోడు వ్యవసాయం చేసే రైతులకు అటవీ శాఖ అధికారులు జామాయిల్ పెంపకం తదితర పంటల%ఎ%పై అవగాహన కల్పించాలని అన్నారు. అటవీ శాఖ అధికారులు పోడు వ్యవసాయం నిర్వహిస్తున్న గిరిజనులతో స్నేహభావంగా ఉండాలని అన్నారు. గత సంవత్సరం గిరిజనుల దాడిలో మరణించిన శ్రీనివాస్ రేంజర్ కుటుంబ సభ్యులకు 500 గజాల ఇంటి స్థలం పట్టాని రెవెన్యూ మంత్రిగా త్వరలో అందజేస్తామని తెలిపారు.

పాల్వంచ మండలంలో సుమారు 50 లక్షల వ్యయం తో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టును ప్రారంభించారు. ఈ టెన్నిస్ కోర్టులో 70 నుంచి 80 మంది నిత్యం శిక్షణ పొందేలా రూపొందించారు. ఈ సందర్భంగా మంత్రి క్రీడా కారులతో కలసి టెన్నిస్ ఆడారు. ఖేలో ఇండియా లో భాగంగా ఆర్చరీ శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. క్రీడా కారులతో మాట్లాడుతూ శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని, క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. అనంతరం క్రీడా ప్రాంగణంలో మొక్కను నాటారు.

జిల్లా ఐ డి ఓ సి కార్యాలయ ఆవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా) ద్వారా గ్రూప్ యాక్టివిటీ కింద ఓం సాయిరాం మహిళా సంఘం, వినాయక పేద ప్రాంత సమాఖ్య భరతమాత పట్టణ సమాఖ్య కొత్తగూడెం మున్సిపాలిటీ వారు 6,00,000 రూపాయల బ్యాంకు రుణ సహాయంతో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంతో పాటు వారికి ఋణ సదుపాయాలు అందించి వివిద ఆదాయాబివృద్ధి కార్యక్రమం చేపట్టుటకు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగింది అని అన్నారు. మహిళా సాదికారతను సాధించుటకు రాబోయే 5 సంవత్సరాలలో చిరు వ్యాపారాలను ప్రోత్సహిస్తూ సంఘ సభ్యులకు నైపుణ్యం పనిలో శిక్షణ ప్యాకింగ్ మరియు బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడం ఫుడ్ ప్రోససింగ్ యూనిట్స్ ను నెలకొల్పడం మిని ఇండస్ట్రీయల్ పార్క్, వడ్డీ రుణాలు, లోన్స్, మరియు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయుట ద్వారా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో వారికి కావాల్సిన ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. అక్క చెల్లెమ్మలందరు ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు.కొత్తగూడెం లో మొత్తం 5 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో మొదటి క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ క్యాంటీన్ల ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ రకాల ఆహార పదార్థాలతో క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మహిళా శక్తి క్యాంటీన్‌లలో ఆహారం అమ్మ చేతి వంటలా ఉండాలన్నారు. నాణ్యతకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డి ఆర్ డి ఓ విద్యా చందన, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మరియు పాల్వంచ మున్సిపల్ కమిషనర్లు, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి,జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, మెప్మా డీఎంసీ రాజేష్, మహిళా సంఘ సభ్యులు, క్రీడాకారులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వచ్ఛదనం- పచ్చదనం

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- గ్రామ కార్యదర్శి రెడపంగు విజయ






**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఆగస్టు 09:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మఠంపల్లి గ్రామంలో ప్రారంభించడం జరిగింది.

కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రెడపంగు విజయ ఎస్సీ కాలనీలో పలు బజారులు సిబ్బందితో కలసి తిరుగుతూ ఇండ్ల వద్ద ఉన్న వారితో మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉండేలా మరియు మురికి వాటర్ దగ్గర దోమల నివారణకు ఆయిల్ బాల్స్'ను అదే విధంగా రోడ్ల వెంబడి పిచ్చి చెట్లు నరకడం, దోమలు రాకుండా దోమల మందును పిచికారీ చేయించడం ఇంకా కుక్కల బెడద నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర పారిశుధ్య పనులు చేయడం జరిగింది. ఎస్సీ మాదిగ వాడలో అన్న చేదుడు బావిలో బ్లీచింగ్ పౌడర్ ను వేయడం జరిగింది . బావిలోని వ్యర్థాలను తొలగించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఎల్డిసి మట్టయ్య బిల్ కలెక్టర్ అన్వర్ ఏఎన్ఎం భూదేవి అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వారోత్సవాలను జయప్రదం చేయండి

**మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్**



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఆగస్టు 09:**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాణి శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు.

జై గౌడ జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ అధ్యక్షతన హైదరాబాద్ రవీంద్రభారతిలో ఈనెల 11వ జరుగుతున్న శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని

జై గౌడ్ జాతీయ కమిటీ సభ్యులు కేశగాని నాగేశ్వరరావుగౌడ్,సోమగాని నరసింహారావు గౌడ్ లు స్థానిక టౌన్ హాల్లో పలువురు గౌడ ప్రముఖులతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దొంతగాని శ్రీనివాస్ గౌడ్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనుల దిక్కర పతాకం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బానిసత్వాన్ని శిలాక్షరాలతో అంటగట్టిన రోజుల్లో తెలంగాణలో సొంత సామ్రాజ్యాన్ని నిర్మించుకొన్న యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని తెలిపారు. సాధారణ కల్లుగీత వృత్తిలో కొనసాగుతూ ఆనాటి గోల్కొండ నవాబుల అండతో జమిందార్లు జాగీర్దారులు ప్రజలను దోచుకు తింటుంటే సహించలేని పాపన్న గోల్కొండ కోటను కొల్లగొట్టి బహుజనుల జెండాను ఎగరవేసిన మహావీరుడు అని తెలిపారు.

అలాంటి మహావీరుడి జయంతి వారోత్సవాలకు హుజూర్నగర్ నియోజకవర్గం నుండి గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎలక వెంకటేశ్వర్లు గౌడ్, సిపిఐ నాయకులు పుట్ట నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బంటు సైదులు గౌడ్, బంటు నరసింహ గౌడ్, అభిమన్యుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ కాలనీ వాసుల అవస్థలు పట్టించుకోని పాలకవర్గం

- గుంతలతో వాహనదారుల అవస్థలు
- అభివృద్ధికి నోచుకోని 30 సంవత్సరాల కాలనీ
- కమీషనర్ గారు కొంచం ఇక్కడ కూడా దృష్టి పెట్టండి





**సి కే న్యూస్ :ఆగస్టు 9:**షాద్ నగర్ మున్సిపాలిటీ లోని భాగ్యనగర్ కాలనీ లో సీసీ రోడ్డు లేనందున గుంతలు పడి వచ్చి పోయే వాహనదారులకు, కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని వర్షాలు పడ్డప్పుడల్లా గుంతలలో నీరు నిలిచి రాకపోకలకు అంతరాయము ఏర్పడుతుందని కాలనీ వాసులు వాపోతున్నారు. వర్షాలు వచ్చి గుంతలు పడ్డప్పుడల్లా ఎదో తూ తూ మంత్రంగా కొంచం మట్టి వేసి చేతులు దులుపుకుంటున్నారు తప్ప ఇప్పటివరకు సీసీ రోడ్డు వేసే ఆలోచన లేదు. వర్షం నీరు గుంతలలో నిలవడం వల్ల దోమలు చేరి ఇండ్ల లోకి వస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం స్వచ్ఛదనం, పచ్చదనం అని కార్యక్రమాలు చేస్తున్న కూడా ఇక్కడ కాలనీలోనీ సమస్యలు ఎవరు పట్టించుకోవట్లేదని కాలనీ వాసులు అంటున్నారు.ఈ దుర్గంధం, దోమల వల్ల ఎప్పుడు ఏ రోగం వస్తుందో అని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమీషనర్, చైర్మన్ సంబంధిత అధికారులు దీనిపై దృష్టి పెట్టి దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని అంటున్నారు.

# న్యాయవాద రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలి




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,ఆగష్టు 9:**శుక్రవారం స్థానిక ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణం నుండి ఇల్లందు జగదంబ సెంటర్ వరకు న్యాయవాదులందరూ నినాదాలు చేసుకుంటూ బైక్ పై ర్యాలీగా బయలుదేరారు. ఇటీవల కాలంలో జనగాం బార్ అసోసియేషన్ న్యాయవాద దంపతులు ప్రైవేట్ కంప్లైంట్ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో దాడి ఘటన పై న్యాయవాద సంఘాలు ముక్కుమడిగా దాడిని తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ న్యాయవాదుల ఫెడరేషన్ అన్ని బార్ అసోసియేషన్లకు బంద్ కు పిలుపునివ్వడం తో పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టవలసిందిగా తెలిపినారు. ఇందులో భాగంగా వారికి మద్దతుగా శుక్రవారం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి నిరసనలు తెలుపుతూ ర్యాలీ గా బయల్దేరి కొత్త బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినారు. అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ మాట్లాడుతూ న్యాయవాద పరిరక్షణకై చట్టం తీసుకురావాలని, పోలీస్ అధికారులు వాళ్ళ అధికారాలను దుర్వినియోగం చేస్తూ దాడులకు పాల్పడుతున్నారని, ఇలాంటి ఘటనలు పాల్పడితే ముందు ముందు ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించినారు.అలాగే దాడికి కారకులైన వారిని చట్టపరంగా చర్యలు తీసుకొని విధుల నుండి సస్పెండ్ చేయాలని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తో పాటు ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తీక్ సీనియర్ న్యాయవాదులు , మేకల దుర్గయ్య, దంతాల ఆనంద్ ఎస్ వి నరసయ్య, పి. బాలకృష్ణ, టి .మహేశ్వరరావు, వి. నాగేశ్వరరావు పి.యాకయ్య ,కొండ నారాయణ, ఎస్డి రబ్బాని, వి. వెంకటేశ్వర్లు , ఎం.సత్య ప్రకాష్, కలవల సుధాకర్ పొన్నం అనిల్, న్యాయవాదులు ఏం. వీరేంద్ర , ఎం వినోద్ కె సాయి, పి. ధనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్లో ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**–జెండా ఆవిష్కరణ చేసిన మండల అధ్యక్షులు మాధగోని శేఖర్ గౌడ్**



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)ఆగస్టు 9:**యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలో స్థానిక రాజీవ్ స్మారక భవనం ముందు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాధగోని శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి అభ్యర్థి మేకల ప్రమోద్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు పెద్దగోని రమేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించింది అన్నారు. యువతను నాయకులుగా తీర్చిదిద్దే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం అధ్యక్ష పదవి అభ్యర్థి రాము యాదవ్, ఎండి గౌస్ ఖాన్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవి అభ్యర్థి రాచకొండ భార్గవ్, ఊదరి శ్రీనివాస్, తీగుళ్ల రాఘవేందర్, కొండూరి ధర్మేందర్, ఏల మురళి, కేతరాజు శ్రీకాంత్ ,చౌట లింగస్వామి, పబ్బతి వెంకట్, దేవేందర్, చింతల రాజు, తోర్పునూరి లింగస్వామి, కారింగు మధు, సంతోష్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి దినోత్సవం రోజు ప్రభుత్వం సెలవు ప్రకటించాలి



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,ఆగష్టు 09,**ఆదివాసి దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం ఆదివాసి దినోత్సవం రోజు ప్రభుత్వం ఎందుకు సెలవు ప్రకటించట్లేదని బొజ్జాయిగూడెం గ్రామ పరిధిలో ఉన్న సమ్మక్క గద్దల వద్ద భారీగా ఇక్కడ చేరుకొని నృత్యాలతో నాట్యం చేస్తూ. సంబరాల్లో మునిగితేరారు అనంతరం ఆదివాసీలు మాట్లాడుతూ.

ఆదివాసీలు అంటే చులకనగా ఉందని చెప్పేసి అంతేకాకుండా అన్నిటికీ సెలవులుంటాయి గాని మా యొక్క ఆదివాసి దినోత్సవం రోజు ప్రభుత్వం ఎందుకు సెలవు ప్రకటించట్లేదని అంతేకాకుండా మా యొక్క పోడు భూముల సమస్యలు ఎన్నో ఉన్నాయని. పూలల్లో కొన్ని చోట్ల బ్రిడ్జిలు కూడా పాడైపోయాయి అని ఈ సందర్భంగా వాళ్లు వాపోయారు ఆదివాసీలు మల్లేష్ రామకృష్ణ ఐలయ్య రాందాసు నాగలక్ష్మి సీతారాములు తదితర ఆదివాసీలు పాల్గొన్నారు,

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**యాదాద్రి యాదగిరిగుట్ట సికె న్యూస్ ఆగస్టు 9**

యాదిరిగుట్ట సైదాపూర్ గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో శుక్రవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య పాల్గొన్నారు. వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని. ప్రత్యేక ప్రజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు. కార్యక్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటిని కలిసిన గురుకుల అభ్యర్థులు...

- బ్యాక్ లాగ్ లేకుండా అన్ని ఖాళీలను నింపాలని అభ్యర్థన..
- సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి...





**తల్లాడ ఆగస్ట్ 09, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ...**

ఇటీవల చేపట్టిన గురుకుల నియామకాల్లో ఖాళీ గా ఉన్న పోస్టులు బ్యాక్ లేకుండా నింపాలని గురుకుల అభ్యర్థులు రాష్ట్ర రెవెన్యూ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని కలసి వినతిపత్రం అందజేశారు...

గురుకుల పరీక్షలకు సంబంధించి కామన్ పేపర్ పెట్టి,అంతేకాకుండా నియామకాలు కూడా క్రమ పద్ధతిలో డిసైనింగ్ ఆర్డర్లో పోస్టులను నింపకుండా అసైన్డింగ్ ఆర్డర్లో నింపడం వలన మంచిర్యాంకులు సాధించిన కానీ మేము జాబ్ పొందలేక పోయామని మంత్రికి వారు మొరపెట్టుకున్నారు ఎన్నో సంవత్సరాలు కష్టపడి పిల్లలను,తల్లిదండ్రులను వదిలి కష్టపడి కోచింగ్ లకు వెళ్లి చదివి, కళ్ళ ముందుకు వచ్చిన ఉద్యోగం రాకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ విషయంపై మంత్రి స్పందించి మీ న్యాయబద్ధమైన కోరిక త్వరలోనే నెరవేరుతుందని అందుకు నా సహాయ సహకారాలు తప్పక ఉంటాయని మీరెవ్వరు అధైర్య పడవద్దని నా వంతు సహకారం ఎల్లవేళలా మీకు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు..

ఈ కార్యక్రమంలో గురుకుల అభ్యర్థులు పోరెల్లి నాగరాజు, రమేష్,శైలజ,శ్రీనివాసరావు, నరేష్,సూర్య కుమారి తదితరులు వినతి పత్రం సమర్పించిన వారిలో ఉన్నారు...

## ప్రజల సేవనే పరమాత్ముని సేవ

- పుట్టవాని గూడ గ్రామ పంచాయతీకి సిమెంట్ కుర్చీల అందజేత
- ఎల్ హెచ్ పి ఎస్ కేశంపేట మండల అధ్యక్షుడు జరుపుల రాజు నాయక్



**సి కే న్యూస్ : ఆగస్టు 9:**కేశంపేట్ మండలంలోని పుట్టవాని గూడా గ్రామానికి సీమెంట్ కూర్చిలను జరుపుల రాజు నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ.. నా వంతు గ్రామ అభివృద్ధికై సహాయ సహకారలు అందిస్తానని తెలిపారు. దేవాలయాలకు దర్శించుకునే భక్తులకు సేద తీర్చుకోవడానికి వీలుగా కుర్చీలను అందజేయడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్ నాయక్, తిమ్మాగాలా రవి , జంగా శేఖర్,రెడ్యానాయక్, శ్రీశైలం, పి. కాంతు ,జంగా అవినాష్,దాసరి నరసింహ, డాన్నారం చెన్నయ్య, మహాహేష్, లింగం, కే. వెంకటేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హీరో మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు




**సికే న్యూస్ వేములపల్లి ఆగస్టు9**

శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలో హీరో మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ వంశంలో పుట్టినటువంటి తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్న హీరో మహేష్ బాబు చిన్నతనంలోనే సినిమాలలో నటించి తాను సినిమాలలో అరంగ్రేటం చేసిన రాజకుమారుడు మొదలుకొని గుంటూరు కారం సినిమా వరకు తన నటనకు ప్రేక్షకులను మస్మరైజ్ చేసుకుంటూ ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ తన తండ్రి సూపర్ స్టార్ కృష్ణ స్థానాన్ని కైవర్షం చేసుకున్నారు అని అన్నారు అంతేకాకుండా తెలుగు రాష్ట్రాలలో ఎంతోమంది చిన్న పిల్లలకు తన వంతు సహాయంగా గుండె ఆపరేషన్లు చేయిస్తూ తన విశాల హృదయాన్ని చాటుకున్నారని అన్నారు మహేష్ బాబు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఇలాంటి శిఖరాలు ఎన్నో అధిగ్రామించాలని వారి అభిప్రాయాన్ని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో పల్లె సైదులు, పుట్టల శ్రీనివాస్, పుట్టల శ్రీను, పుట్టల కృష్ణయ్య, పుట్టల వెంకన్న, మరియు అభిమానులు చిన్న పిల్లలు పెద్దలు, కోలోహాలంగా పాల్గొనడం జరిగింది

# చంద్రుపట్లలో యాంటీ డ్రగ్ క్యాంపియన్

### మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి: ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్



**సీ కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :** ములుగు జిల్లా వాజేడు మండలంలో చంద్రుపట్ల గ్రామంలో జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాన్ని పేరూరు ఎస్ ఐ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలని తమ బంగారు భవిష్యత్తుని డ్రగ్స్ మత్తులో పడి నాశనం చేసుకోవద్దని దీనివల్ల కుటుంబాలు బజారున పడవలసి వస్తుందని, జీవితం చాలా విలువైనదని దానిని చిన్న చిన్న ఆనందం కోసం నాశనం చేసుకోవద్దని, మొదట్లో ఆనందాన్నిచ్చిన ఈ డ్రగ్స్ కి అలవాటు పడిపోతే తమ యొక్క జీవితాలే నాశనం అయిపోతాయని, మాదక మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తన యొక్క కుటుంబ బాధ్యతలని నిర్వర్తించాలని ఎస్సై యువతకు పిలుపునిచ్చారు.

ఈ మాదకద్రవ్యాల నిర్మూల, అవగాహనలో కార్యక్రమంలో భాగంగా త్వరలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని డ్రగ్స్ మరియు గంజాయి కి వ్యతిరేకంగా పోరాడుదామని, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల గురించి ఏదైనా సమాచారం తెలుస్తే పోలీసు వారికి ఈ క్రింది నెంబరుకి 8712670120 ఫోన్ చేసి తెలియజేయాలన, మీ యొక్క సమాచారం గోప్యంగా ఉంచబడునని తెలియజేశారు.

ఎస్పీ గారి ఆదేశాలకు మేరకు చంద్రుపట్ల మరియు టేకులు గూడెం గ్రామాలలో పోస్టల్ ఆవిష్కరించడం జరిగింది "" డ్రగ్ సమాచారం మాకు నగదు బహుమతి మీకు "" అనే నినాదంతో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## గిరిజన బిడ్డలను సన్మానించిన దశరథ నాయక్



**తల్లాడ ఆగస్టు 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవ సందర్భంగా. గిరిజన బిడ్డలను సన్మానం చేసిన. లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. దశరథ్ నాయక్ ఘనంగా సన్మానించారు

శుక్రవారం తల్లాడ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్ ఆధ్వర్యంలో. రంగం బంజర గ్రామంలో.సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. దశరథ్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

దశరథ నాయక్ మాట్లాడుతూ ముందుగా ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. తరువాత ఇటీవల జరిగిన స్పోర్ట్స్ స్కూల్ గేమ్ లో. గిరిజన ముద్దుబిడ్డలు. ధర్మసోత్. సైదా తిరుపతమ్మల. కుమార్తె అయిన.ధర్మసోత్.అనుశ్రీ. నాలుగవ తరగతి. మరియు. మల్సూర్ తండా కు చెందిన. గుగులోతు. నాగరాజు. నాగమణి.లా కుమారుడు. ఉత్తేజ్ నాయక్. నాలుగవ తరగతి.చదువుతున్నారు.స్పోర్ట్స్ స్కూల్ హకింపేటలో సీటు సాధించినందుకు. ఎల్ హెచ్ పి ఎస్ బృందంతో గిరిజన బిడ్డలకు శాలువాతో సత్కరించెను.

దశరథ్ నాయక్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో. స్పోర్ట్స్ స్కూలు మూడే ఉన్నాయి. హైదరాబాద్. కరీంనగర్. అదిలాబాద్. ఈ మూడు స్కూల్లో. హైదరాబాద్ హాకీంపేటలో గిరిజన బిడ్డలు సీటు సాధించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఇలానే గేమ్స్ ఆడి మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి. గుగులోతు కృష్ణ నాయక్. కల్లూరు మండల అధ్యక్షుడు. బానోత్. నందు నాయక్.తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు

స్థానిక సాయిబాబా థియేటర్లో



**సి కే న్యూస్ : ఆగస్టు9:** సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ షాద్ నగర్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు స్థానిక సాయిబాబా థియేటర్ లో నిర్వహించారు. స్థానిక పటేల్ రోడ్ టైగర్ అంజిబాబు మాట్లాడుతూ మహేష్ బాబు తీసే సినిమాలు ఆయన చేసే ప్రతి సేవా కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు. మహేష్ బాబు ఆయురారోగ్యాలతో కలకాలం ప్రజాసేవ చేస్తూ ఇంకా మంచి మంచి సినిమాలు తీస్తూ సంతోషంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో, ప్రవీణ్, తిన్న, శివ, నటరాజ్, రాజు, మరియు తదితరులు పాల్గొన్నారులి..

## శుక్రవారం మహాసభ మరియు గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక అవగాహన సదస్సు.




**సీకే న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 9.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మల్లెపల్లి గ్రామంలో ఈరోజు అంగన్వాడి ప్రాజెక్టు వాడి కేంద్రంలో ప్రాజెక్ట్ అధికారి వెంకటరమణ మేడం హాజరై ఆమె మాట్లాడుతూ ప్రతి శుక్రవారం మహాసభలు మరియు గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహిస్తామని. ప్రతి గర్భిణీ స్త్రీ జాగ్రత్తలు ఆమె కావాల్సిన ఫీడ్ బ్యాక్ అందించే విధంగా రక్తం బలహీనత శరీరంలోని కాల్షియం నువ్వు ఏర్పడకుండా ఎలాంటి ముందు జాగ్రత్త తీసుకోవాలి అని అన్ని విషయాలను అంశాలను గర్భిణీ స్త్రీలకు వివరిస్తూ పుట్టిన బిడ్డలు బరువు తగ్గట్టు ఎత్తు వారికి కావలసిన సదుపాయాలు రక్తహీనత బలహీనత వలన పుట్టిన బిడ్డలు వారికి ఏమీ ఇలాంటి ఫీడ్బ్యాక్ ఇవ్వాలో అన్ని వివరాలు ఆమె గర్భిణీ స్త్రీల కు సవివరంగా తెలిసే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆశ అంగన్వాడి టీచర్లు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ

- శ్రీ సీతారామచంద్ర దేవాలయంలో ప్రత్యేక పూజలు



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)ఆగస్టు 9** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన సందర్భంగా శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ చిన్నగోని అంజయ్య గౌడ్, ఉబ్బు వెంకటయ్య, పాశం సంజయ్ బాబు, కామిశెట్టి భాస్కర్, మాదగోని శేఖర్ గౌడ్, రాచకొండ భార్గవ్, ఊదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో జ్వరంతో బాధపడుతున్న ప్రజలకు తక్షణమే ప్రభుత్వ వైద్య సహాయం అందించాలి

- ఆపతి వెంకట రామారావు భాజపా తల్లాడ మండల అధ్యక్షులు




**తల్లాడ ఆగష్టు 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలం లోని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఈ సీజన్లో ప్రతి ఇంటికి జ్వరంతో బాధపడుతూ ప్రజలు చాలా త్రీవ్రమైన అస్వస్థతకు గురవుతున్నారు ఈ సమస్యను భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి వారి బాగోగులు తెలుసుకొని శుక్రవారం తల్లాడ లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ రత్న మనోహర్ కి వివరించి వినతి పత్రం సమర్పించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లాడ మండలంలో ఏ గ్రామం చూసినా ప్రతి కుటుంబం జ్వర బారినపడి గత వారం రోజుల నుంచి తీవ్రమైనటువంటి అస్వస్థతకు గురవుతున్నారని తెలిపారు ప్రజలకు ప్రభుత్వ వైద్యులు అందుబాటులో లేక గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కొందరు మధ్యవర్తులను ఆశ్రయించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు వారు రోగులకు తెలిసి తెలియని వైద్యం చేస్తూ ప్రజల యొక్క రోగాలతో చెలగాటమాడుతూ నగరంలోని పెద్ద ఆసుపత్రులకు పంపిస్తూ ప్రజలనుంచి వేల రూపాయలను దండుకుంటున్నారని అన్నారు ఈ ప్రక్రియను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు ప్రభుత్వ వైద్యులు ఏఎన్ఎం లు వైద్య సిబ్బంది స్థానికంగా ఉండి ప్రజల బాగోగులు చూసుకోవాలని జ్వర బాధితులు ఎక్కువగా ఉన్న గ్రామాలలో ప్రత్యేక వైద్యులను పిలిపించి క్యాంపులు నిర్వహించి సరైన మందులు ఇచ్చి పారిశుభ్రతను తెలియజేసి ప్రజల ఆరోగ్యం బాగుపరచాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో కొందరు వైద్యుల పేరుతో ఇంజక్షన్లు చేసి ప్రజల ప్రాణాలను బలిగొంటున్నటువంటి సంఘటనలు ఎన్నో జరిగాయనితెలిపారు ప్రభుత్వం ఇలాంటి వారిపై చర్యలు చేసుకోకుండా వదిలేశారని తెలిపారు ఇలాంటి ఇంజక్షన్లు చేసే నకిలీ వైద్యులను నియంత్రణ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు కనుక తక్షణమే ప్రభుత్వ డాక్టర్లు స్పందించి గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి ప్రాణాలను రక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తక్షణమే ప్రజలకు వైద్యం అందించకపోతే భాజపా ఆందోళన చేస్తుందని ప్రజలకు వైద్యం చేసేంతవరకు ప్రజల తరఫున మండల శాఖ పోరాడుతుందని తెలియజేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు జిల్లా కోఆపరేటివ్ సెల్ కన్వీనర్ తెజావత్ బాలాజీ నాయక్ జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లానాగులు మండల కార్యదర్శిరాయల రమేష్ మండల ఉపాధ్యక్షులుతమ్మిశెట్టి కృష్ణ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాడవల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## రక్తహీనత పై అవగాహన .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 9.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం మహాసభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణి మేడం మాట్లాడుతూ రక్తహీనత పై అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణీ స్త్రీ కి బాలింతలకు రక్తహీనత లేకుండా మంచి పౌష్టిక ఆహారము తీసుకోవాలని ఆకుకూరలు పప్పు మునగాకు యూస్ చేయాలని రాగి జావా అని డిమాండ్ స్టేషన్ గా చేయించారు ఐరన్ కంటెంట్ ఉన్న ఫుడ్ పల్లి పట్టి బెల్లం ఆకుకూరలు తినాలని సూచించారు ఏడు నెలలు నిండిన పిల్లలకు ఖచ్చితంగా అన్నప్రాసన చేయాలని సూచించారు బరువు తక్కువ పిల్లల గురించి వయసుకు తగిన ఎత్తు ఎత్తుకు తగిన బరువు ఉండేలా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని సరైన పోషక ఆహారము వారికి అందించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డి డబ్లూ కృష్ణవేణి, మేడం సూపర్వైజర్ పారిజాత,స్కూల్ హెడ్మాస్టర్ కళావతి మేడం, అంగన్వాడీ టీచర్స్ ఇందిరా భాగ్యలక్ష్మి వసంత, ఆశా వర్కర్స్ సుష్మ,గిరిజ పాల్గొన్నారు

## పద్మ శాలి సంఘం ఆభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తాను.



**యాదాద్రి యాదగిరిగుట్ట సీకే న్యూస్ ఆగస్టు 9**

పద్మశాలి సంఘం ఆభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని యాదగిరిగుట్ట పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు ఎర్రగంట్ల వెంకటేశం అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట లోని పద్మశాలి సంఘం భవనంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వికార మహెూత్యవ కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిక్క న వె%ూ%కటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు

# దొంగలను అరెస్ట్ చేసిన సూర్యాపేట జిల్లా పోలిస్

- 6 గురు దొంగల అరెస్ట్
- చివ్వెంల పోలీస్ స్టేషన్లో ఒక దొంగ పరారీ
- మునగాల, హుజూర్నగర్, చివ్వెంల పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలు అరెస్టు
- సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఆగస్టు 09:** ఒంటరిగా నిద్రిస్తున్న మహిళా ఒంటిపై నుండి అబరణాలు దొంగిలిస్తున్న దొంగను, నిర్మానుష్య ప్రాంతాల్లో ఉన్న స్త్రీ, పురుషుల జంటలను బెదిరించి దొంగతనాలకు, రాబరీలకు పాల్పడుతున్న దొంగలను, తాళం వేసి ఉన్న ఇంటిలో దంగతనాలు చేస్తున్న దొంగ అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్పి సన్ ప్రీత్ సింగ్ జిల్లా పొలిస్ కార్యాలయం నందు విలేకరుల సమవేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో గత కొంతకాలంగా దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను మునగాల, హుజూర్నగర్, చివ్వే%శీ%ల పొలిసులు అరెస్ట్ చేసి వారి నుండి 30 లక్షల విలువగల 35.4 తులాల బంగారు 10 తులాల సిల్వర్ ఆభరణాలను, 6 మొబైల్స్, 3 ద్విచక్ర వాహనాలు స్వాదినం స్వాదినం చేసుకుని 6 గురు నిందితులను రిమాండ్ కు పంపడం జరిగిందని చివ్వెంల పోలీస్ స్టేషన్లో ఒకరు పరారీలో ఉన్నారు అన్నారు. స్త్రీ పురుషులను బెదిరించి దొంగతనాలకు పాల్పడుతున్న విషయమై బాదిడితును పిర్యాధు చేయాలి అని ఎస్పీ కోరారు.

హుజూర్నగర్ పిఎస్ :

హుజూర్నగర్ ఎస్సై తన సిబ్బందితో కలిసి 9-8-2024 రోజున ఉదయం 07-00 గంటల సమయంలో గోవిందపురం గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా నేరస్తుడు అనుమాస్పదంగా తన యెక్క మోటార్ సైకల్ పై హుజూర్ నగర్ వైపు వస్తు, పోలీస్ వారిని చూసి తన వాహనాన్ని వెనుకకు తిప్పుచుండగా మేళ్లచెరువు మండలానికి చెందిన కొట్టే సురేశ్ పట్టుబడి చేసి విచారించగా జులై 30 వ తారీఖు న హుజూర్ నగర్ పట్టణంలోని ఎన్జీవోస్ కాలనికి వెళ్ళి అక్కడ చింతలచెరువు వీరస్వామి ఇంటి తాళం పగలగొట్టి బీరువా నందు గల 3 తులాల నల్లపూసల గొలుసు, 2 గ్రాముల మాటిలు తన నేరాలను దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. నింధితుడు మేళ్లచెరువు మండలం, రామాపురం గ్రామానికి చెందిన కొట్టే సురేశ్ కోదాడ పట్టణంలోని గేట్ కాలేజీ నందు బీటెక్ మొదటి సం.రం చదువుచూ ఆన్ లైన్ బెట్టింగ్, గేమ్ లకు అలవాటు పడి డబ్బులు పోగొట్టుకున్నాడు, దొంగతనాలకు పాల్పడుతూ తాళం వేసిన ఇండ్లల్లో దొంగతనాలు చేస్తూ బెట్టింగ్ లు పెడుచున్నాడు. నింధితుడు సురేశ్ చింతలపాలెం పియస్ పరిధిలోని దొండపాడు గ్రామంలో ఒక ఇంట్లో, మేళ్లచెరువు మండలం వేపల మాధారం గ్రామంలోని రెండు ఇండ్లల్లో, కోదాడ పట్టణం నయనగర్ లో దొంగతనలు చేసినాడు. ఇతనిపై కోదాడ, హుజూర్నగర్, చింతలపాలెం, మేళ్లచెరువు పిఎస్ ల పరిధిలో 5 కేసుల్లో నేరాలకు పాల్పడినాడు. ఇతని నుండి 13.4 తులాల బంగారం, మొబైల్, బైక్ సీజ్ చేయడం జరిగినది.

మునగాల %జూం :

% మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలో 1-08-2024 రోజున ఆకుపాముల గ్రామశివారులో రాత్రి సమయంలో ఒంటరిగా ఉన్న వారిని బెదిరించి 7 తులాల బంగారం చోరీ చేసినారు ఈకేసు మునగాల పోలీస్ స్టేషన్ నంధు విచారణలో ఉన్నది. 7వ తేదీ సా.4 గంటల సమయంలో మునగాల పోలీస్ స్టేషన్ పోలీసు సిబ్బంది తాద్వాయి స్టేజ్ వద్ద వాహనములు తనిఖీ చేయుచుండగా ఖమ్మం కు చెందిన (%ూ%1) పాకలపాటి ధర్మ తేజ వ: 33 సం.లు, (%ూ%2) సోమ రావిల్స్, వయస్సు: 25 సంవత్సరములు ఇద్దరు కలిసి దొంగతనం చేయబడిన బంగారు వస్తువులను తీసుకుని అమ్ముటకు బైక్ పై జగ్గయ్యపేట కు వెళుతుండగా పట్టుకొని విచారించగా దొంగతనాలు చేయబడిన సొత్తుగా ఒప్పుకున్నారు. వీరిని మునగాల పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ చేసి విచారణ చేయగా నిర్మానుశ్యంగా ఉన్న ప్రాంతాలలో ఉన్న స్త్రీ, పురుషులను బేదిరించి డబ్బులు, ఆభరణాలు దొంగిలిస్తే, రాబరీ చేస్తే ఎవ్వరూ ఫిర్యాదు చేయరు అనే ఉద్దేశ్యంతో అలాంటి వారిని బెదిరించి దొంగతనాలకు పాల్పడుతున్నారు అని గుర్తించడం జరిగినది. ఏ1 పాకలపాటి ధర్మ తేజ పై 2015 నుండి ఖమ్మం లోని రఘునాధపాలెం, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్ పోలీసు స్టేషన్ల పరిధిలో నిర్మానుస్య ప్రాంతాల్లో ఒంటరిగా ఉన్న స్త్రీ పురుషులను బెదిరింపు, రాబరీ, డెకాయిటీ చేసి నేరాలకు పాల్పడి ఫిబ్రవరి-2023 లో ఖమ్మం రూరల్ పోలీసు వారు రిమాండ్ చేశారు, బెయిల్ పై వచ్చి (%ూ%2) సోమ రావిల్స్ తో కలిసి నవంభర్ -2023 కోదాడ లో బంగారు గొలుసు లాక్కొని పోయిన కేసులో కోదాడ టౌన్ పోలీసు వారు రిమాండ్ చేయగా బెయిల్ మీద బయటకు వచ్చి మునగాల పీ ఎస్ పరిధి 1-08-2024 రోజున ఆకుపాముల గ్రామశివారులో రాత్రి సమయంలో ఒంటరిగా ఉన్న వారిని బెదిరించి 7 తులాల బంగారం చోరీ చేసినారు. జనవరి నెలలో చౌటుప్పల్ పీ ఎస్ పరిధి, ఫిబ్రవరి నెలలో కేతేపల్లి పీ ఎస్ పరిధిలో, మే నెలలో కోదాడ టౌన్ పిఎస్ పరిధిలో దొంగతనాలకు పాల్పడినారు. (%ూ%1) పాకలపాటి ధర్మ తేజ ఖమ్మ%శీ%, సూర్యాపేట జిల్లాలో, చౌటుప్పల్ పీ ఎస్ పరిధిలో మొత్తం 12 కేసుల్లో నేరాలకు పాపడిన నేర చరిత్ర ఉన్నది. 16 తులాల భంగారం, 2 మొబైల్స్, బైక్ సీజ్ చేయడం జరిగినది.

చివ్వెంల పిఎస్ కేసు:

21.02.2024 న పీ ఎస్ చివ్వెంల నందు పిర్యాధు దారు కల్లు మల్లారెడ్డి, వయస్సు. 53 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం గ్రామం తిమ్మాపురం చివ్వెంల మండలం, 20.02.2024 రాత్రి 01.00 గంటల సమయంలో అతని తల్లి రాములమ్మ వయస్సు. 85 ఏళ్లు వాకిలి (వరండా)లో నిద్రిస్తుండగా, కొందరు గుర్తుతెలియని నేరస్తులు అతని ఇంట్లోకి ప్రవేశించి తల్లి నోరు మూసి బంగారు పుస్తెల తాడు ఎత్తుకెళ్లారు. ఆమె మెడలోంచి దాదాపు 4 తులాలు ఎత్తుకెళ్లి పారిపోయారు. కేసు విచారణ చేస్తుండగా 09.08.2024 మధ్యాహ్నం సూర్యాపేట రూరల్ పోలీస్ సర్కిల్-ఇన్స్పెక్టర్ %ఒ% అతని సిబ్బంది తో కలిసి దురాజ్‌పల్లి ఎక్స్‌రోడ్‌లో వాహన తనిఖీలు చేస్తుండగా నిందితులు బైక్ పై అనుమాన్నదంగా కోదాడ వేపు నుండి సూర్యాపేట వైపు వెళుతుండగా పట్టుకున్నారు. ముగ్గురు నింధితులను గుర్తించగా మునగాలకు చెందిన %ూ%1 అంతా నీ ఎలమంద %ూ%2 వల్లోజు సతీష్ %ూ%3 డాకూరి ఉపేందర్ మరో నింధితుడు అయితేగొని గోపి(పరారీ) లు గా గుర్తించడం జరిగినది. %ూ1, ూ2, ూ%3 ముగ్గురు నింధితులు 9 కేసుల్లో నేరాలకు పాల్పడట్లు గుర్తించడం జరిగినది.

%ూ%3 యాకూరి ఉపేందర్ పెంపహాడ్, గరిడేపల్లి పీ ఎస్ ల పరిధిలో 2 కేసుల్లో, %ూ%2 వల్లోజు సతీష్ మునగలలో పీ ఎస్ పరిధి హత్యకేసులో, సూర్యాపేట టౌన్ పరిధిలో మొత్తం 4 కేసుల్లో నేరాలకు పాల్పడ్డాడు ఏ4 గోపి పరారీలో ఉన్నాడు. ఏ1, ఏ2, ఏ3 లను రిమాండ్ కు పామడం జరిగినది. వీరినుండి 6 తులాల బంగారం, 10 తులాల సిల్వర్, బైక్, మూడు మొబైల్స్ స్వాదినం చేసుకోవడం జరిగినది. ఈ కేసు గుర్తించడంలో జిల్లా సిసిఎస్ పోలీసు సిబ్బంది బాగా పని చేశారు.

ఈ సమావేశంలో అధనపు ఎస్పీ నాగేశ్వరావు, కోదాడ డీఎస్ పీ శ్రీధర్ రెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, సూర్యాపేట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఆనంద్ కిషోర్, ఎస్సై లు శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ముత్తయ్య, సాయి ప్రశాంత్, రత్నం, సిబ్బంది ఉన్నారు. కేసుల్లో బాగా పని చేసిన సిఐ రామకృష్ణా రెడ్డి, సూర్యాపేట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఆనంద్ కిషోర్, ఎస్సై లు శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ముత్తయ్య, సాయి ప్రశాంత్, రత్నం లను సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## రక్తహీనత పై అవగాహన సదస్సు నిర్వహణ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 9.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం మహాసభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణి మేడం మాట్లాడుతూ రక్తహీనత పై అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణీ స్త్రీ కి బాలింతలకు రక్తహీనత లేకుండా మంచి పౌష్టిక ఆహారము తీసుకోవాలని ఆకుకూరలు పప్పు మునగాకు యూస్ చేయాలని రాగి జావా అని డిమాండ్ స్టేషన్ గా చేయించారు ఐరన్ కంటెంట్ ఉన్న ఫుడ్ పల్లి పట్టి బెల్లం ఆకుకూరలు తినాలని సూచించారు ఏడు నెలలు నిండిన పిల్లలకు ఖచ్చితంగా అన్నప్రాసన చేయాలని సూచించారు బరువు తక్కువ పిల్లల గురించి వయసుకు తగిన ఎత్తు ఎత్తుకు తగిన బరువు ఉండేలా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని సరైన పోషక ఆహారము వారికి అందించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డి డబ్లూ కృష్ణవేణి, మేడం సూపర్వైజర్ పారిజాత,స్కూల్ హెడ్మాస్టర్ కళావతి మేడం, అంగన్వాడీ టీచర్స్ ఇందిరా భాగ్యలక్ష్మి వసంత, ఆశా వర్కర్స్ సుష్మ,గిరిజ పాల్గొన్నారు

## రేషన్ కార్డులుఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు వెంటనే ఇవ్వాలి....

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ........



**తల్లాడ ఆగస్టు 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేసి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు వెంటనే ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు తల్లాడ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలపాటు ఏ విధమైన ఇల్లు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులు గురి చేసిందని అట్టి ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపారని కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలు అమల కోసం వేయి కళ్లతో ప్రజలు ఎదురుచూస్తున్నారని అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా ముఖ్యంగా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు తోపాటు ఉపాధి హామీ కూలీలకు కూలి డబ్బులు చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ప్రజా పాలనలో ప్రజా సమస్యలు ఒకటొకటిగా అమలు చేస్తూ ప్రజల మనలను పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని కూడా అమలు చేసి ప్రజలకు చేరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో సిపిఐ తల్లాడ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ సిపిఐ సీనియర్ నాయకులు తమ్మారపు వెంకటేశ్వర్లు సిపిఐ కల్లూరు మండల కార్యదర్శి ధర్మాలు దయాకర్ రావు మహిళా సమాఖ్య డివిజన్ నాయకులు ఎస్కే రంజాన్ బి మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం సత్తుపల్లి డివిజన్ నాయకులు సిలకా శివ తదితరులు పాల్గొన్నారు

## ర్యాగింగ్ తో ఇబ్బందులకు గురిచేయొద్దు

పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి



**పెబ్బేరు ఆగస్టు09 (సి కే న్యూస్)** స్టూడెంట్స్ ను ర్యాగింగ్ పేరుతో ఇబ్బందులకు గురి చేయొద్దని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి సూచించారు. శుక్రవారం కలం నిఘా న్యూస్ మీడియాతో మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడం నేరమని, స్టూడెంట్స్ సీనియర్స్, జూనియర్స్ తేడాలేకుండా కలిసి విద్యనభ్యసించాలన్నారు. ర్యాగింగ్ కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్ కోల్పోతారని హెచ్చరించారు. ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి సాయం పొందవచ్చన్నారు. అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. షీ టీం బృందాలు పాఠశాలలు కళాశాలలతో పాటు మహిళా సమైక్య గ్రూపులతో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాయని చెప్పారు. మహిళలు ఆపద సమయంలో డయల్ 100,కు ఫోన్ చేయాలని సూచించారు

## వలిగొండ పిహెచ్సి హాస్పిటల్ లో ఔట్ పేషెంట్లు ఒక రోజుకు 200 మంది పేషెంట్లు ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు.

- హాస్పిటల్కు ఇంకా కొన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి.
- డాక్టర్ స్వర్ణలత మేడం.

**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 9.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని గవర్నమెంట్ పి హెచ్ సి హాస్పిటల్ లో పేషెంట్లు రోజురోజుకు అధిక సంఖ్యలో వస్తున్నారని.
డాక్టర్ స్వర్ణలత మేడం మీడియాతో మాట్లాడుతూ.
రోజుకు దాదాపు 200 మంది పైన పేషెంట్లు వచ్చి ఇక్కడ ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు వారికి కొన్ని మౌలిక సదుపాయాలు హాస్పిటల్ లో అందుబాటులో ఉండే విధంగా పై అధికారులు ఏర్పాటు చేయాలని ఇక్కడి పేషెంట్లు ను



దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి హాస్పిటల్కు కొన్ని కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తే పేషెంట్లకు అందుబాటులో ఉంటాయని పేషెంట్లకు ఇబ్బంది ఉండదని ఆమె మాట్లాడినారు .
ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాగ్యమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## షాద్ నగర్ మున్సిపాలిటీలో విస్తృత తనిఖీలు

**అక్రమ కార్యకలాపాలపై పోలీసు నిఘా**

**షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రంగస్వామి ఆధ్వర్యంలో**

**వ్యాపార సంస్థలు, లాడ్జిలు, ఇతర వ్యాపార సముదాయాలలో భారీగా తనిఖీలు**

**సి కే న్యూస్ : ఆగస్టు9:**సమాజంలో ప్రజల రక్షణ కోసం.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్రమ కార్యకలాపాలపై అసాంఘిక శక్తులపై నిరంతరం పోలీసుల డేగ కన్ను ఉంటుందని షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎసిపి రంగస్వామి స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు నిరంతరంగా ఆయా వ్యాపార కార్యకలాపాలపై ముమ్మర తనిఖీలు నిర్వహించారు. వీటితోపాటు పట్టణంలో రద్దీ ప్రాంతాలైన ఆర్టీసీ బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా కిరాణా షాపులు పాన్ షాపులు లాడ్జిలు ఇతర వ్యాపార సముదాయాలలో భారీగా పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. కిరాణా షాపులు పాన్ షాపులలో గుట్కా ఇంకా ఇతర మత్తు పదార్థాల అమ్మకాలపై ఎసిపి రంగస్వామి ఆరా తీశారు. పట్టణ సీఐ విజయ్ కుమార్ తో పాటు రూరల్ సిఐ సత్యనారాయణతో కలుపుకొని మొత్తం వందమంది సిబ్బందితో పట్టణంలో వ్యాపార కార్యకలాపాలపై పోలీసులు జల్లెడ పట్టారు.




**అక్రమ కార్యక్రమాలపై నిఘా.. ఏసిపి**

అక్రమ కార్యకలాపాలపై పోలీసులు పెద్ద ఎత్తున నిఘా సాధించినట్లు స్థానిక ఏసిపి రంగస్వామి తెలిపారు. పట్టణంలో జరుగుతున్న తనిఖీలపై మీడియా ఏసీపీ రంగస్వామి వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ.. అసాంఘిక కార్యకలాపాలతో పాటు డ్రగ్స్ గుట్కా ఇతర మత్తు పదార్థాల క్రయవిక్రయాలపై దృష్టి సారించినట్లు చెప్పారు. లాడ్జింగ్ లలో అపరిచిత వ్యక్తుల ఆశ్రయం, రద్దీ ప్రాంతాలలో దొంగలు పాత నేరస్తుల కదలికలు అన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించినట్లు ఎసిపి తెలిపారు. సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్ అదేవిధంగా శంషాబాద్ డిసిపి రాజేష్ ఆదేశాల మేరకు పట్టణంలో గట్టి పోలీసు నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అసాంఘిక కార్యక్రమాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించవచ్చని వారి పేర్లు కూడా గోప్యంగా ఉంచుతామని అన్నారు. గంజాయి నిషేధిత గుట్కా ఇతను మత్తు పదార్థాలను వాడకూడదని అసాంఘిక కార్యకలాపాలు చేపట్టకూడదని ఏసీపీ హెచ్చరించారు. నిరంతరం ప్రజల సహాయార్థం పోలీసులు పని చేస్తారని తెలిపారు. ఇలాంటి అనుమానాలు ఉన్న పోలీసు దృష్టికి తీసుకురావచ్చు అని తెలిపారు..

## ఘనంగా జటప్రోలు దర్వేష్ అలీ షా ఖాద్రి గంధోత్సవం







**సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:**పెంట్లవెల్లి మండల కేంద్రంలోని జటప్రోలు గ్రామంలో దర్వేష్ అలీ షా ఖాద్రి ఉర్సు ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఘనంగా గంధోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఇక్కడి ప్రత్యేకత విషయానికి వచ్చినట్లయితే కుల మతాలకు అతీతంగా ఈ గందోత్సవ ఊరేగింపు గ్రామంలో ఉన్న తన చిన్ననాటి స్నేహితుడైన శ్రీశ్రీశ్రీ మదన గోపాల స్వామి ఆలయం వద్దకు చెరుకుంటుంది ఆలయం నుంచి ఆలయ పాలకులు మరో గంధం తీసుకొని వచ్చి మదన గోపాలస్వామి చిన్ననాటి స్నేహితుడైన దర్వేష్ అలీ షా ఖాద్రి కుటుంబికులయిన దర్గా పీఠాధిపతి సయ్యద్ బురానోద్దీన్ షా ఖాద్రి కీ అందించడం ఇక్కడ ప్రత్యేకత. ఆ తర్వాత గంధం నేరుగా దర్గా షరీఫ్ కు చేరుకొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దర్గా కుటుంబ సభ్యులు గ్రామ హిందూ ముస్లింలు గ్రామ ప్రజలు పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# పిల్లల ఆరోగ్యంతో పాటు తల్లుల ఆరోగ్యం కూడా ముఖ్యం..





జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే

సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 09:పిల్లల ఆరోగ్యంతో పాటు తల్లుల ఆరోగ్యం కూడా ముఖ్యమని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే అన్నారు.శుక్రవారం నాడు బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి అంగన్వాడీ కేంద్రంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శుక్రవారం సభలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఒక చిన్నారికి అన్నప్రాసన చేయించారు.అంగన్వాడీ కేంద్రానికి హాజరైన బాలింతలతో ఆయన మాట్లాడుతూ...గర్భిణీలు, బాలింతలలో పోషకాహార లోప నివారణ, రక్తహీనత నివారణ, సాధారణ ప్రసవాల పెంపుదల లక్ష్యాలతో శుక్రవారం సభలను నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలకు వచ్చి ఒక పూట సంపూర్ణ భోజనాన్ని తినాలని కోరారు. %వా%అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల బరువు,ఎత్తు తీపిస్తూ,పిల్లల ఎదుగుదలను గమనిస్తూ అంగన్వాడీ టీచర్ సలహాలు పాటించాలని,ఇంటిదగ్గర కూడా శ్రద్ధ తీసుకోవాలని తీసుకోవాలని అన్నారు. పిల్లలను అంగన్వాడీ ప్రీ ప్రైమరీ స్కూలుకు పంపిస్తూ పిల్లల మానసిక, శారీరక దృఢత్వానికి తోడ్పడాలని కోరారు.పిల్లలతో పాటు తల్లి ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని,తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. శిశువు యొక్క తొలి వెయ్యి రోజుల పైన గర్భిణీ స్త్రీలు, వారి కుటుంబ సభ్యులు దృష్టి పెట్టాలని, ఆ సమయంలో బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదల వేగంగా జరుగుతున్నందున మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, అంగన్వాడీ టీచర్లు, ఆశాల సలహాలు పాటించాలని సూచించారు.అలాగే వర్షాకాలంలో జాగ్రత్తగా ఉండాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శుభ్రమైన మంచినీరు తాగాలని, అలాగే జ్వరాలను నిర్లక్ష్యం చేయవద్దని కోరారు.ఈ సందర్భంగా ఆయన సిడిపిఓలు, అంగన్వాడీ సూపర్వైజర్లకు పలు ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభలు తప్పనిసరిగా నిర్వహించాలని, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టి సంక్షేమ కార్యక్రమాలకు తోడ్పడాలని సూచించారు.శుక్రవారం సభ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కే.కృష్ణవేణి, ఎంపీడీవో శ్రీనివాస్, సిడిపిఓ శైలజ, సూపర్వైజర్ కరుణ, గ్రామపంచాయతీ సెక్రటరీ, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంగన్వాడి కేంద్ర ఆవరణలో మొక్క నాటారు.

## 300 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

- క్రాస్ మినిస్ట్రీస్ ట్రస్ట్ డైరెక్టర్ డా.,బి, జేమ్స్ భాస్కర్ సహకారం
- పాస్టర్ కృపారావు ఆధ్వర్యంలో 300 కుటుంబాలకు సరుకులు పంపిణీ.



వి. ఆర్. పురం.సి కే న్యూస్

ఇటీవల శబరి గోదావరి వరదలు కారణంగా వి ఆర్ పురం కూనవరం చింతూరు,ఏటపాక మండలాలలోనిపలు గ్రామాలలో వరదలకు జలమాయమైనాయి. కొన్ని గ్రామాలకు రాక పోకలు స్తంభించి అంతరాయం ఏర్పడింది. ఒక ప్రక్క వరద మరో పక్క ఎడతెరుపు లేని వర్షం లో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు , గుంటూరు వాస్తవ్యులు డా.,బి,జేమ్స్ భాస్కర్ వార్తలు ద్వారా తెలుసుకొనివి ఆర్ పురం బి సి కాలనీ పాస్టర్ కె కృపారావు వారి టీం తో వి ఆర్ పురం కూనవరం వచ్చి

పోచారం కాలని, కాచవరం,జిన్నెల గూడెం, కొండాయి గూడెం, కూనవరం ,వి ర్ పురం ,ధర్మ తాళ్ల గూడెం, వడ్డీ గూడెం, చింత రేగు పల్లి గ్రామాలలో 300 కుటుంబాలకు నిత్య వసర సరుకులు బియ్యం,ఉల్లిపాయలు, టామాట, బెండకాయలు బకేట్ దుప్పటి టవల్ వస్తువులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గుంటూరు క్రాస్ మినిస్ట్రీస్ ట్రస్ట్ డైరెక్టర్ డా.,బి, జేమ్స్ భాస్కర్ మాట్లాడుతూ విలీన మండల ప్రజలు ప్రతి సంవత్సరం వరదల వలన ఎన్నో ఇబ్బందులు కష్టాలు ఎదుర్కొంటున్నారనీ.కొన్ని సార్లు ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరిగిన సందర్భాలు ఉన్నాయని.ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వం వారి వంతు సహకారాలు అందిస్తున్న,నావంతుగా కొన్ని గ్రామాలలో కొంతమందికి పంపిణీ చేయడం జరిగిందని ఎవరైనా దాతృత్వం కలిగి దాతలు ముందుకు వస్తే మరింత సహాయక చర్యలు చేయుటకు వీలుగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవ.,కె,కృపారావు,క్రాస్ మినిస్ట్రీస్ ట్రస్ట్ డైరెక్టర్ డా.,బి, జేమ్స్ భాస్కర్,పాస్టర్ సిహెచ్ రాజేష్,

దేవిడ్,శ్రీకాంత్, రమేష్, సేవకులు పాస్టర్ కె సురేష్ ,పాస్టర్ బి ప్రవీణ్ జోషప్, పాస్టర్ ఏ యిర్మీయా,పాస్టర్ కె నాని శ్యామ్,

## కోటవురట్లలో ఘనంగా ఆదివాసి దినోత్సవం. ఆదివాసి ఉపాధ్యాయులకు ఘన సత్కారం

కోటవురట్ల, సి కే న్యూస్

ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కోటవురట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం లక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇక్కడి పాఠశాలలో ఆదివాసి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కిముడు వెంకట రత్నం (సోషల్ ), సంధ్య రాణి (బయోలాజికల్ సైన్స్), కరక బాబు (పి ఈ టి ) కళ్యాణం (ఇంగ్లీష్)లకు పూలమాలవేసి సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి హెచ్ఎం నారాయణరెడ్డి మాట్లాడుతూ 1994 ఆగస్టు 9 నుంచి ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుగుతుంది అని అన్నారు. ఆదివాసీలందరూ వాళ్లు తమ హక్కుల కోసము తమకు రావాల్సిన వనరుల కోసము ప్రపంచ జనాభాల పరంగా రావాల్సిన నిధులు కోసము ఆయా దేశాల ప్రభుత్వాలు కృషి చేయాలని ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం గా ఐక్యరాజ్యసమితి ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఆదివాసీల జీవన విధానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, ప్రమీల, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, బివిఎస్ ప్రసాద్, ఉదయ్ శేఖర్, గణేష్, శిరీష, మ్యాథ్స్ ప్రసాదు, వీరబాబు, లక్ష్మీ నరస, కిషోర్ శ్రీనివాస్ నాగరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నీలి మాధవి ఇంట శ్రావణ శోభ









కలిదిండి,సి కే న్యూస్ గ్రామాలలో మొదటి శ్రావణ శుక్రవారం శోభ సంతరించుకుంది. వాసవి వనిత క్లబ్ కలిదిండి గోల్డ్ మాజీ అధ్యక్షురాలు నీలి మాధవి ఇంట శ్రావణ శుక్రవారం శోభ సంతరించుకుంది. మాధవి నివాస గృహంలో వరలక్ష్మీ వ్రతం భక్తిశ్రద్ధలతో చేశారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ప్రత్యేక పూజలు చేశారు. ఉండమ్మా బొట్టు పెడతా అంటూ మాధవి కోడళ్ళు రోషిని, మౌనిక మహిళలకు వాయినాలు అందజేశారు. అనంతరం అమ్మవారి ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

# ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు



వి. ఆర్. పురం. సి కే న్యూస్:

ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు, రేఖపల్లి లో కస్తూరిబా రెసిడెన్షియల్ స్కూల్ వద్ద ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. , ఈ సందర్భంగా ఎంపీపీ కారం లక్ష్మి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనలు ఇంకా ఎనకబడే ఉన్నారని చాలా ప్రాంతాల్లో అభివృద్ధికి దూరంగా ఉన్నారని ఏజెన్సీ ప్రాంతంలోని వ్యవసాయ భూములకు సాగునీరు అందించే పరిస్థితి పాలకులు చేయట్లేదని, పోడు భూముల్లో ఫారెస్ట్ వారి దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని వాటిని అరికట్టాలని ఏజెన్సీ గ్రామాలలో రవాణా సౌకర్యం రహదారులు లేక అద్వాన్నంగా ఉన్నదని, భారీ ప్రాజెక్టు పేరుతో గిరిజనులను పోలవరం ప్రాజెక్ట్ పేరుతో గిరిజన జాతికే మనుగడ లేకుండా చేస్తున్నారని కనీసం పూర్తి నష్టపరిహారం కూడా ఇవ్వకుండా ప్రాజెక్టులోనీళ్లు పెట్టి గిరిజనులు బ్రతుకులను ప్రశ్నార్థకం చేస్తున్న పాలకులు అని ఆమె విమర్శించారు, ప్రతి ఏటా వచ్చే గోదావరి వరదలకు గిరిజనలు అడవుల్లో చెట్ల కింద తలదాచుకోవాల్సి వస్తుందని, సర్వేల పేరుతో సంవత్సరాలు తరబడి సాగు భూమికి నష్టపరిహారం ఇవ్వకుండా గిరిజనులను మోసం చేస్తున్నారుఅని

ఆమె అన్నారు ఈ సమస్యలపై రానున్న కాలంలో ప్రభుత్వాలపై గిరిజనులు అందరూ ఐక్యంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉన్నదని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో మండల ఆదివాసి గిరిజన సంఘం నాయకులు చిన్న మట్టపల్లి ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్, గిరిజన సంఘం నాయకులు కారం సుందరయ్య, రేకపల్లి స్థానిక గిరిజన సంఘం నాయకులు వేటగాని సూరిబాబు ,ఈశ్వర్ ఉయిక పవన్, మండల యుటిఎఫ్ నాయకులు ,రేకపల్లి సర్పంచ్ పూనెంసరోజినీ గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



కృష్ణా జిల్లా, మచిలీపట్నం, సి కే న్యూస్:దేశ స్వాతంత్ర్య ఉద్యమ పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరిలోనూ జాతీయత భావం, ఐక్యమత్యం, జాతీయ సమగ్రత పెంపొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మీకోసం సమావేశపు మందిరంలో జాతీయ జెండాను చేతబూని కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో అన్ని జిల్లాలలోని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని విద్యాసంస్థల్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ క్రమంలో కలెక్టరేట్లోని సిపిఓ కార్యాలయం వద్ద అధికారులు, సిబ్బంది జాతీయ జెండా చేతబట్టి జాతీయ జెండా గౌరవిద్దాం, వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ శ్రీదేవి, పర్యాటకశాఖ ఆర్డి అండ్ ఈడి ప్రసన్నలక్ష్మి, సిపిఓ గణేష్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎం వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రామ్ లక్ష్మణరావు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి బి ప్రకాష్ రావు, ఇతర ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం.





పోలవరంసి కే న్యూస్: పోలవరం మండలంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ కొండ్రుకోట గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఐటిడిఏస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ జి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ర్యాలీగా తరలివచ్చి నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆదివాసి జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ

ప్రకృతిలో మమేకమైన జీవనం, డోలు చప్పుళ్ళు, నృత్యాలు, గుస్సాడి వేషధారణల మేళవింపు ఆదివాసీ జీవన శైలి అని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచిన ఆదివాసీ జీవన స్థితగతులు మారలేదన్నా రు.ఆదివాసుల హక్కులు పరిరక్షణ కోసం 1994 లో ప్రకటించిన అనంతరం ప్రతి ఏడాది ఆగస్టు 9 న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంగా జరుపు కోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పరిశోధన నాగరాజు, ఫిలోమన్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో ఉండే యువతి యువకులకు "తోడు" ట్రస్ట్ ద్వారా బీమా సౌకర్యం

- తోడు ట్రస్ట్ వైస్ చైర్మన్ చందక గౌరీనాయుడు



గొలుగొండ, సి కే న్యూస్ సామాజిక స్పృహ కలిగి సమాజ సేవలో ఎవరైతే ముందుంటారో అటువంటి యువతి యువకులందరికీ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకంలోనూ, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలోనూ తోడు లోకుల గాంధీ ట్రస్టు ద్వారా ఉచిత బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని ది తోడు లోకుల గాంధీ ట్రస్ట్ వైస్ చైర్మన్ చందక గౌరీ నాయుడు తెలిపారు. ఇటీవల అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం శరభన్నపాలెం గ్రామానికి చెందిన రీముల జయ వర్ధన్ డిగ్రీ వరకు చదివి ఉద్యోగ ప్రయత్నాల్లో భాగంగా విశాఖపట్నం నుండి వస్తు పి మాకవరం సమీపంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న కొండ వాగులో కొట్టుకుపోయి మృతి చెందిన విషయం తెలిసిందే అయితే ఆ యువకుడు మృతితో కుటుంబాన్ని ఆదుకుంటాడు అన్న తల్లిదండ్రుల బాధ మరే ఏ కుటుంబానికి రాకూడదని ది లోకుల గాంధీ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు లోకుల కిరణ్ మాస్టర్ చలించిపోయి సామాజిక స్పృహ కలిగి సమాజ సేవలో ముందుండే యువతీ యువకులందరికి ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని సంకల్పించారని గౌరీ నాయుడు అన్నారు. ఈ బీమా పథకంలో సాధారణ మరణమైన యాక్సిడెంట్ అయిన పూర్తి అంగవైకల్యం ఏర్పడిన ఈ పథకంలో చేరిన లబ్ధిదారుడికి 4 లక్షల రూపాయలు వారి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందుతుందన్నారు. అదేవిధంగా ప్రతి లబ్ధిదారునికి ప్రతి సంవత్సరం రెవిన్యూవల్ చేసే బాధ్యత కూడా ది తోడు ట్రస్ట్ తీసుకుంటుందని ట్రస్ట్ వైస్ చైర్మన్ చందక గౌరీ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలే : ఎస్ ఐ గణేష్ కుమార్.



పెడన, సి కే న్యూస్ బంటుమిల్లి మండల పరిధిలో ఎవ్వరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బంటుమిల్లి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ ఎ గణేష్ కుమార్ అన్నారు .గతంలో కృత్తివెన్ను మండలంలో విదులు నిర్వహించిన గణేష్ కుమార్ సార్వత్రిక ఎన్నికల బదిలీలలో ఉయ్యూరు స్టేషనుకు బదిలీ అయ్యారు .ఎన్నికల అంతరం అక్కడినుండి బంటుమిల్లి పోలీస్ స్టేషనుకు శుక్రవారం బదిలీపై వచ్చి విధినిర్వహణా బాద్యతలను చేపట్టరు .ఈ సందర్భంగా పాత్రికేయులు ఎస్ ఐ దృష్టికి బంటుమిల్లిలో ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ విషయన్ని తెలియజేసారు .ఎస్ ఐ మాట్లడుతూ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ,అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని ,కారులో ప్రయాణించేవారు సిటు బెల్టును పెట్టుకోవాలని అన్నారు .చట్టవ్యతిరేకమైన మాదకద్రవ్యాలను అమ్మిన ,కొనుగోలు చేసినా , పేకాటలు ,కోడిపందాలు నిర్వహించిన ,శాంతి భద్రతల విషయంలో ఎవ్వరైనా విఘాతం కల్పిస్తే వారిపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు .



ఆరెంజ్ దుస్తులలో నేహా శెట్టి అద్భుత మైన లుక్స్

# అనుపమ గ్లామర్ డోస్.. టాటూతో మైండ్ బ్లాక్



చూడగానే అందమైన చిరునవ్వుతో ఆకట్టుకునే క్యూట్ హీరోయిన్స్ లలో అనుపమ పరమేశ్వరన్ కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ సినిమాలతో కంటే ఈ మధ్య ఫోటోషూట్స్ తోనే కుర్రాళ్ళ మనసును ఎక్కువగా దోచేస్తోంది. సోషల్ మీడియాలో ఏమాత్రం టైమ్ దొరికినా కూడా తన గ్లామరస్ ఫోటోలతో అందాలతో మాయ చేస్తోంది. ఇటీవల కాలంలో అమ్మడు ఒక్కసారిగా తన ఫాలోవర్స్ సంఖ్యను కూడా పెంచుకుంది. ఇక అనుపమ పరమేశ్వరన్ హై గ్లామరస్ పాత్రలు చేస్తే మాత్రం మామూ లుగా ఉండదు అనేలా దర్శనమిస్తోంది. రీసెంట్ గా అమ్మడు ఒకవైపు ట్రెడిషన్ ను హైలెట్ చేస్తూనే మరొకవైపు తన గ్లామర్ ను కూడా ఎలివేట్ చేసింది. అందమైన చీరలో అను పాప టాప్ లో తన టాటూ హైలెట్ అయ్యేలా దర్శనమిచ్చింది. అంతేకాకుండా నడుము అందాలు మరింత హైలైట్ అయ్యే విధంగా మరొక స్టిల్ ఇచ్చింది. ఈ ఫోటోలు చూసిన ఓ వర్గం ఫ్యాన్స్ అయితే నిజంగా నమ్మలేకపోతున్నాము అంటూ ఆమె అందాలను పొగిడేస్తున్నారు. ఇక అనుపమ పరమేశ్వరన్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 9 ఏళ్ళు పూర్తయింది. అయితే ఈ తొమ్మిదేళ్ల కాలంలో సక్సెస్ ఫెయిల్యూర్ తో సంబంధం లేకుండా అవకాశాలు అయితే అందుకుంటుంది. గత ఏడాది ఆమె ఐదు సినిమాల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అందులో ముఖ్యంగా కార్తికేయ 2 బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం కూడా ఈ బ్యూటీ చేతిలో మంచి సినిమాలు ఉన్నాయి. అందులో ఏది సక్సెస్ అయినా కూడా మరొక రేంజ్ కు వెళుతుంది అని చెప్పవచ్చు. ముఖ్యంగా టిల్లు స్క్వేర్ క్రేజీ ప్రాజెక్టు పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అలాగే మాస్ మహారాజా రవితేజ ఈగల్ సినిమా ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాపై కూడా పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ అవుతున్నాయి. ఇక లిస్టులో మరొక మలయాళం సినిమా కూడా ఉంది. ఇక తెలుగులో మరో రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇక రాబోయే టిల్లు స్క్వేర్ - ఈగల్ సినిమాలు మంచి సక్సెస్ అయితే మాత్రం అనుపమ మరో లెవెల్లో ఆఫర్స్ అందుకునే అవకాశం ఉంటుంది. చూడాలి మరి పాప లక్కు ఎలా మారబోతుందో.

## పిక్ టాక్ : అందాల శ్రద్ధ విందుతో దాస్

సిద్దు ఫ్రమ్ సికాకుళం సినిమాతో 15 ఏళ్ల క్రితం ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రద్ధా దాస్. అందం విషయంలో చాలా మంది స్టార్ హీరోయిన్స్ ఈమె ముందు దిగదుడుపే అనడంలో సందేహం లేదు. అందాల ఆరబోత చేయడంలో ఈమె ముందు మరెవ్వరు నిలువరు. అయినా కూడా కాలం కలిసి రాలేదు.

ఎంతటి అందాల ఆరబోత చేసినా, ఎంతగా కష్టపడ్డా కూడా సినిమాల్లో ఈ అమ్మడికి దక్కుతున్న ఆఫర్లు అరాకొర మాత్రమే. లక్కీగా తన అందం తో, అందాల ఆరబోత ఫోటోలతో ఏకంగా 15 ఏళ్లు ఇండస్ట్రీలో కొనసాగుతూనే వస్తుంది. ఆకట్టుకునే అందంతో పాటు అలరించే ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అని మరోసారి నిరూపితం అయ్యింది.

%గూశ్రీంశీ =ఘుం% - యానిమల్ చూశాక.. రానా నాయుడుపై రానా వ్యూ ఇదీ!

తాజా ఫోటో షూట్ లో అందాల ముద్దుగుమ్మ శ్రద్ధా దాస్ ఆకట్టుకుంది. క్లోజప్ లో క్లీవేజ్ షో చేస్తూ వావ్ అనిపించింది. కవ్వించే చూపులతో అదరగొడుతుంది. అందాలను శ్రద్ధగా ఫోటో షూట్ ద్వారా నెటిజన్స్ కు అందించడం ఈ అమ్మడికే సాధ్యం అంటూ మరోసారి ఈ ఫోటోలు నిరూపించాయి అంటూ నెటిజన్స్ మరియు ఈ అమ్మడి అభిమానులు మాట్లాడుకుంటున్నారు.

నెట్టింట తెగ సందడి చేస్తున్న ఈ ఫోటోలు చూసి చాలా మంది ఇంతటి అందగత్తెకు రావాల్సిన ఆఫర్లు రావడం లేదు, దక్కాల్సిన గుర్తింపు దక్కడం లేదు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెట్టింట ప్రస్తుతం సందడి చేస్తున్న ఈ ఫోటోలను మీరు ఒక లుక్కేయండి.



ఇప్పటికి కూడా ఐటం సాంగ్స్ తో పాటు సినిమాలో కీలక పాత్రలకు మరియు వెబ్ సిరీస్ లకు ఈ అమ్మడిని సంప్రదిస్తున్న వారు చాలా మంది ఉన్నారు. అయితే కొన్ని ప్రాజెక్ట్ లకు మాత్రమే ఈమె ఓకే చెబుతుంది. ఏ సినిమా పడితే అది చేయను అంటోంది.

## ఈషా గుప్తా యొక్క అద్భుతమైన క్లిక్‌లు

